
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

5

మంగళవారం 2 సెప్టెంబరు 2025

ప్రయాణికుడి కోసం..
కిలోమీటరు వెనక్కి వెళ్లిన రైలు

ఎమ్మెల్యే ప్రత్తిపాటిపై
రెండు కేసుల కొట్టివేత

6

టెన్త్ మార్కుల జాబితాలు అదృశ్యం
- ఆందోళనలో 82 మంది విద్యార్థులు





ప్రసంగిస్తున్న హోం మంత్రి అనిత, వేదికపై మంత్రి గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే యరపతినేని, మాజీ ఎమ్మెల్సీ జంగా, కొమ్మాలపాటి



తల్లి, చెల్లి ఉసురుతోనే..
జగన్ ఓటమి

ఈ గడ్డ మీద నిలబడే ఎన్టీఆర్ మాట్లాడారు. ఈ గడ్డ మీద నుంచే చంద్రబాబు ఆత్మగౌరవ యాత్ర ప్రారంభించారు. ఈ గడ్డమీదే నారా లోకేశ్ యువగళం వాణి వినిపించారు. ఇప్పుడు ఇదే గడ్డ మీద నన్ను నిలబెట్టి మాట్లాడించడానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఇంత పెద్ద మహా సభ ఏర్పాటు చేయడం జీవితంలో మర్చిపోలేను.

- రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత





మాట్లాడుతున్న కొమ్మాలపాటి, జంగా కృష్ణమూర్తి

- చంద్రబాబు అరెస్టుతో సైకో పతనం ప్రారంభం
- మహిళల భద్రతకు కూటమి పెద్దపీట
- పల్నాడులో ప్రతి మహిళ ఒక నాగమ్మే
- యరపతినేని సభను జీవితంలో మర్చిపోలేను: హోంమంత్రి అనిత



సభకు హాజరైన మహిళలు, కార్యకర్తలు, ప్రజలు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): తల్లిని, చెల్లిని మోసం చేసి ఇంట్లో నుంచి గెంటేసిన జగన్ మహిళల ఉసురు తగిలి ఓడిపోయాడని, చివరకు చిన్నాన్న చనిపోయిన సంగతి తేల్చమని చెల్లి సునీత ప్రాధేయపడినా కూడా కనికరం చూపించని దుర్మార్గుడని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శలు గుప్పించారు. గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సోమవారం ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో హోం మంత్రి అనిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహి ళల ఉసురు తగలబట్టే 11 సీట్ల కు పరిమితమై ప్రతిపక్ష హోదా ను జగన్ అడుక్కుంటున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో సోషల్ (మిగతా 8వ పేజీలో)



మంత్రి అనితకు, ఎమ్మెల్యే యరపతినేనికి గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు



బస్సులో జీరో టిక్కెట్ అందజేస్తున్న హోం మంత్రి అనిత, ఎమ్మెల్యే యరపతినేని



మంత్రి అనితకు మెమెంటోను అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ప్రక్కన నిఖిల్

సమస్య సత్వర పరిష్కారమే లక్ష్యం

- కలెక్టర్ పి.అరుణ్‌బాబు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో.. అర్జీదారుల అర్జీలను కలెక్టర్‌తో పాటు జేసీ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి స్వీకరించారు. మొత్తం 92 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి సమస్యలను తెలుసుకొన్నారు. పూర్తిస్థాయిలో వాటిని పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి.. నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమ పరిధిలోవి కాని సమస్యలను.. వెంటనే సంబంధిత శాఖకు పంపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఇతర అధికారులు

ఏపీ విద్యా ప్రతిష్ఠ..
లీప్!

ఈ విద్యా సంవత్సరం నుంచే లీప్ స్కూల్స్



లీప్ స్కూల్‌లో ఓ తరగతి గది

- నియోజకవర్గానికి ఒకటి వంతున ఏర్పాటు
- నిడమర్రులో తొలి లీప్ మోడల్ స్కూల్
- రూ.15 కోట్లతో సమగ్రాభివృద్ధి
- 2029-30 కల్లా పాఠశాల విద్య బలోపేతం
- విద్యా ప్రమాణాల పెంపునకు లోకేశ్ వ్యూహం



(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)

పేరుకు డిగ్రీలు చదివినా.. ఇంగ్లీషు చదవడం రాదు.. తెలుగు ఉచ్చారణ అసలే పలకదు. చిన్న చిన్న లెక్కలు.. ఎక్కాలు చెప్పమంటే అన్నీ శుద్ధ తప్పులే! ఇదీ 2024 వార్షిక విద్యా స్థితి (యాసర్) నివేదిక. ఈ నిరాశజనకమైన ఫలితాలను చూసి ఖిన్నుడైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు.. దిద్దుబాటు చర్యలు తీసుకున్నారు. అందులో భాగమే.. లీప్ పాఠశాలల స్థాపన. ఈ కొత్త ప్రాజెక్టు ప్రాథమిక విద్యలో నాణ్యతను పెంచుతుంది. తద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమ ఉజ్జీగా (మిగతా 8వ పేజీలో)



లీప్ స్కూల్‌లో బి బ్లాకు

పుష్కలంగా యురియా నిల్వలు..
ఆందోళనొద్దు!

• కలెక్టర్ పి.అరుణ్‌బాబు




నరసరావుపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతుసేవా కేంద్రాలు, సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్లకు సరఫరా చేస్తామని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ పి.అరుణ్‌బాబు సోమవారం తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు 34,556 టన్నుల యూరియా వినియోగం అంచనా వేయగా ప్రభుత్వం ఇప్పటికే 34,418 టన్నులు సరఫరా చేసిందని చెప్పారు. డీఏపీ ఇతర కాంప్లెక్సు ఎరువులు 1,09,347 టన్నులు మంజూరు కాగా ఇప్పటికి 58,673 టన్నులు సరఫరా అయ్యాయని వివరించారు. మరో 50,674 టన్నుల నిల్వలు అందుబాబులో ఉన్నాయన్నారు. అనవసర అందోళనలతో అవసరానికి మించి యూరియా కొనుగోళ్లకు రైతులు దూరం గా ఉండాలని కలెక్టర్ సూచించారు. సాగుకు తగ్గట్టుగా ఎరువులు వాడేలా రైతులను చైతన్య పరచాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. యూరియా సరఫరాలో అవకత వకలు, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకు మండల స్థాయిలో తనిఖీ బృందాలు పనిచేస్తున్నాయని చెప్పారు. బయో ఫర్టిలైజర్లను వాడటం ద్వారా యూరియా అధిక వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. రైతులు నానో యూరియా, నానో డీఏపీ పంటలకు వాడాలని కలెక్టర్ కోరారు. ఎకరానికి నానో యూరియా 500 మి.లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచిం చారు. గ్రాన్యులర్ యూరియాతో పోలిస్తే నానో యూరియా చాలా ప్రభావవంతంగా పనిచేస్తుందని చెప్పారు. రైతులు రసాయన ఎరువులను ఉపయోగించేటప్పుడు వ్యవసాయ అధికారులు, ఆర్ఎస్‌కే ఇన్‌చార్జిల సలహాలు తీసుకోవాలన్నారు.

బర్లీకి గోడౌన్లు కావలెను

- ఇప్పటికే 33 చోట్ల పొగాకు నిల్వలు
- మరో 11 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు
- ప్రైవేటు గోదాములపై మార్క్‌ఫెడ్ దృష్టి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ కొంటున్నప్పటికీ వాటిని నిల్వ ఉంచే గోదాముల లభ్యత ప్రస్తుతం సవాల్‌గా మారింది. కొనుగోళ్ల ప్రక్రియ రెండు నెలల నుంచి జరుగుతుండగా ఇప్పటికే ఎఫ్‌సీఐ, వేర్ హౌసింగ్ కార్పొరేషన్, మార్కెటింగ్ గోడౌన్‌లు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన మార్క్‌ఫెడ్.. అక్కడే నిల్వ ఉంచింది. ప్రకాశం జిల్లా పొదిలితో పాటు బాపట్లలోని వేర్ హౌసింగ్ గోడౌన్‌లను కూడా ఇందుకోసం ఇప్పటికే ఉపయోగించారు. బాపట్లతో పాటు గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిధిలోని 33 గోడౌన్‌లు ఇప్పటికే బర్లీ పొగాకుతో నిండిపోయాయి. మరో 11 కేంద్రాల్లో ప్రస్తుతం బర్లీ కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇవి కూడా మరో రెండు మూడు రోజుల్లో నిండిపోనున్నాయి. తదుపరి కొనే బర్లీని ఎక్కడ నిల్వ ఉంచాలనేదే ఇప్పుడు మార్క్‌ఫెడ్‌కు సవాల్‌గా మారింది. బాపట్లతో పాటు గుంటూరు జిల్లాలోని ప్రైవేటు గోడౌన్‌లపై అధికారులు దృష్టి సారించారు. అయితే.. అవి కూడా రైతులు తమ ఉత్పత్తులను అద్దె ప్రాతిపదికన నిల్వ ఉంచుకోవడంతో ఖాళీగా లేవని క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి. దీంతో నిల్వ విషయంలో ఏం చేయాలో పాలుపోవడం లేదని అధికారులు వాపోతున్నారు. ఇతర జిల్లాల్లో ప్రభుత్వ విభాగాల గోడౌన్‌లు కొంత మేర అందుబాటులో ఉన్నప్పటికీ, అక్కడికి రైతులు బర్లీని తీసుకెళ్లడం అంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని.. ఈ నాలుగు జిల్లాల పరిధిలోనే గోడౌన్‌ల కోసం వెతుకుతున్నామని (మిగతా 8వ పేజీలో)



బర్లీ పొగాకు బేళ్లతో నిండిపోయిన పర్చూరు ఏఎంసీ గోడౌన్

రైతుల ఖాతాల్లో రూ.110 కోట్లు జమ

ఇప్పటి వరకు మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన పొగాకుకు సంబంధించి రైతుల ఖాతాల్లో దాదాపు రూ.110 కోట్లు జమ చేయనుంది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇటీవలే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి నిధుల విడుదలపై చర్చించారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని మార్క్‌ఫెడ్ చెబుతోంది.



ప్రాజెక్టులకు..
జలకళ

- సాగర్‌లో 301.36 టీఎంసీలు
- పులిచింతలలో 37.91 టీఎంసీలు
- కొనసాగుతున్న నీటి ప్రవాహం
- 11 లక్షల ఎకరాలకు సాగు నీరు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటే బంగారు పంటలే పండుతాయి.. అన్నది నిత్య సత్యం. ఇప్పుడు కృష్ణమ్మ సాగర్ ఆయకట్టులో పరుగులిడుతోంది. పంటల సాగుకు పుష్కలంగా నీటిని అందిస్తోంది. లక్షలాది ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. అన్నదాతల మోముల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. జూలై చివరిలో జలాశయానికి ప్రారంభమైన వరద ప్రవాహం నేటికీ కొనసాగుతూనే ఉంది. సాగర్, దిగువన ఉన్న పులిచింతల జలాశయాలు నిండు కుండల్లా కళకళలాడుతున్నాయి. సాగర్ కుడి కాల్వకు నీటిని పూర్తిస్థాయిలో సర ఫరా చేస్తున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని కుడి కాల్వ ఆయకట్టులోని 11.11 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తు న్నారు. వరద ప్రవా హం ఇంకొన్ని రోజులు కొనసాగవచ్చని జల వనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

నిండిన నాగార్జున సాగర్..

నాగార్జునసాగర్ జలాశయంలో 96.57 శాతం నీటి నిల్వ ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.05 టీ ఎంసీలు కాగా, సోమవారం డ్యాంలో నీటి నిల్వ 301.36 టీఎంసీలు ఉంది. 590 అడు గులకు.. 586.2 అడుగుల నీటి మట్టం చేరింది. జలాశయానికి 3,28,037 కూసె క్కుల నీటి ప్రవాహం ఉంది. కుడి, ఎడమ కాల్వల ద్వారా సాగుకు, విద్యుదుత్పత్తికి వినియోగిస్తున్న నీటితో కలిపి మొత్తం 3,28,037 కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం కుడి కాల్వకు 9,500 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

నిండుగా పులిచింతల..

సాగార్జున సాగర్ దిగువన ఉన్న కేఎస్‌రావు పులిచింతల జలాశయం కూడా పూర్తిస్థాయి నీటి నిల్వతో తొణికిసలాడుతోంది. ఈ జలాశయం కూడా ఆగస్టు రెండో వారంలో నిండింది. అప్పటి నుంచి నేటి వరకు పూర్తిస్థాయి నీటి నిల్వ కొనసాగుతోంది. పులిచింతల పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టిఎంసీలు కాగా 37.91 టీఎంసీల నీటి నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడు గులకు.. 169.68 అడు గుల నీటి మట్టం ఉంది. జలాశయం లోకి నీటి ప్రవాహం 2,89,144 క్యూ సెక్కు లు కాగా, 2,76,599 కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

1నే ఠంఛనుగా పింఛన్

మంత్రి నాదెండ్ల మనోహర్



మంచంలో ఉన్న వృద్ధుడికి పెన్షన్ ఇస్తున్న మంత్రి మనోహర్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో 62 లక్షల మందికి 1వ తేదీనే ఠంఛనుగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఏ ప్రభుత్వం కూడా ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని అమలు చేయలేకపోయిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రూరల్ మండలం సంగం జాగర్లమూడిలో సోమవారం వృద్ధులు, వికలాంగులు, మహిళలకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు స్వయంగా అందజేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని, ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. వికలాంగుల కోసం మరోసారి తెనాలిలో సదరన్ క్యాంపు ఏర్పాటు చేసి వారి పెన్షన్లను సమీక్షిస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి స్మార్ట్‌రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కల్పనకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఈ నెలలో ఇక్కడే ఏర్పాటు చేస్తామని, గ్రామంలో సైడు కాల్వలను బాగు చేసేందుకు, రహదారులను అభివృద్ధి చేసేందుకు, మంచి నీటి వసతి మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. గుంటూరు ప్రధాన రహదారిని గతంలో గుంతల మయం చేశారని, ప్రయాణానికి అనుకూలంగా తీర్చిదిద్దామన్నారు. రూ.700 కోట్లతో గుంటూరు-తెనాలి-మంగళగిరి రహదారిని నాలుగు లైన్లుగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి చెప్పారు. నియోజకవర్గంలో 35,563 మందికి రూ.14.99 కోట్లు పెన్షన్ ప్రతినెలా పారదర్శకంగా లబ్ధిదారుని ఇళ్ల వద్దే అందజేయడం తమ ప్రభుత్వ ఘనతగా చెప్పారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్తిపాటిపై రెండు కేసుల కొట్టివేత

చిలకలూరిపేట, సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆయన అనుచరులపైన వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసులు పెట్టిన రెండు కేసులను చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ అనంతరం సోమవారం జడ్జి కే నరేంద్ర రెడ్డి కొట్టివేశారు. 2023 సెప్టెంబరులో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ చిలకలూరిపేట నియోజక వర్గంలో టీడీపీ శ్రేణులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఆ సందర్భంలో ప్రత్తిపాటి పిలుపు మేరకు జాతీయ రహదారిపై తిమ్మాపురం వద్ద ధర్నా చేశారని యడ్లపాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. ఈ కేసులో ప్రత్తిపాటితో పాటు యడ్లపాడు మండలానికి చెందిన మరో 20 మంది సీనియర్ టీడీపీ నాయకులపై కేసు నమోదయింది. కాగా 2024లో చిలకలూరిపేట అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన మరొక కేసుకు సంబంధించి కూడా ప్రత్తిపాటితో పాటు మరో 29 మందిపై కోర్టులో విచారణ జరిగింది. అప్పటి మంత్రి విడదల రజిని మరిది విడదల గోపీ, అతని అనుచరులు, పలువురు వైసీపీనేతలు కోటప్పకొండ వద్ద టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఘర్షణకు పాల్పడిన అనంతరం చిలకలూరిపేట అర్బన్ పోలీసు స్టేషన్ వద్ద జరిగిన ఘటనపై టీడీపీనేతలు, కార్యకర్తలతో పాటు ప్రత్తిపాటిపై కూడా కేసు నమోదయింది. ఈ రెండు కేసులకు సంబంధించి మొత్తం 51 మందికి విముక్తి లభించింది. ప్రాసిక్యూషన్ తరపున పీపీ మహేంద్ర, నిందితుల తరపున న్యాయవాదులు ఈవూరి బ్రహ్మానందం, తుబాటి పూర్ణచంద్రరావు, జీవీహెచ్ ప్రసాద్, టీడీపీ లీగల్ టీమ్ విచారణలో పాల్గొన్నారు.



ప్రకాశం బ్యారేజీ వద్ద

పెరిగిన వరద ఉధృతి

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయడంతో ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన వున్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు బ్యారేజీ ఎగువన ఉన్న కీసర, మున్నేరు, వెలగలేరు, తదితర ప్రధాన వాగుల నుంచి సోమవారం 3,42,398 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజీ రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 3,28,125 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 7,247 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 7,026 క్యూసెక్కులు వదులుతుండగా గుంటూరు ఛానల్‌కు నీటి విడుదల నిలిపివేశారు.

26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

విజయపురిసౌత్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో సోమవారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 586.00 అడుగులు ఉంది. ఇది 303.32 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 5226 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 31,262 క్యూసెక్కులు, 14 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు, 12 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,78,160 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 3,26,248 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో వాటర్‌గా 2,54,234 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పశ్చిమడెల్టాకు 7026 క్యూసెక్కుల..

దుగ్గిరాల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 7026 క్యూసెక్కుల నీటిని సోమవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ఎగువనున్న నాగార్జునసాగర్ నుంచి భారీగా నీటివిడుదల చేస్తుండటంతో, బ్యారేజి నుంచి దిగువకు 3,28,125 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్‌ఛానల్‌కు 276 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 1760 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 479 క్యూసెక్కులు, పశ్చిమకాల్వకు 240 క్యూసెక్కులు, నిజాంపట్నంకాల్వకు 465 క్యూసెక్కులు, కొమ్మమూరుకాల్వకు 2680 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో సోమవారం 37.86 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 2,91,875 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, పది గేట్ల ద్వారా 2,99,364 క్యూసెక్కులు, మొత్తం 3,16,364 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద

రెంటచింతల,సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు పోటెత్తింది. 20 గేట్లకు గాను 19 రేడియల్ క్రస్ట్ గేట్లను 3.5 మీటర్ల ఎత్తి పులిచింతలకు 3,41,297 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం చెప్పారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు సాగర్ నుంచి 3,11,211 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని తెలిపారు. విద్యుదుత్పత్తిని పూర్తిగా నిలిపి వేశామన్నారు. ప్రమాద హెచ్చరిక గంటలను మోగిస్తున్నామన్నారు.రిజర్వాయర్‌లో 74.47 మీటర్లు నీరుండగా.. 244.32 అడుగులకు అంటే 6.3890 టీఎంసీలకు సమానమని తెలిపారు.



19 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

టెన్త్ మార్కుల జాబితాలు అదృశ్యం

- ఆందోళనలో 82 మంది విద్యార్థులు
- ఆత్మకూరు నిర్మలా స్కూల్‌లో నిర్వాకం
- ఎంఈఓ కార్యాలయం వద్ద తల్లిదండ్రుల ధర్నా



మంగళగిరి విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మంగళగిరి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చెందాల్సిన పదవ తరగతి మార్కుల జాబితా బండిల్ మాయమైపోయింది. దీంతో తమ ఒరిజినల్ మార్కుల జాబితాలను అందజేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సదరు విద్యాసంస్థ, మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వివరాల్లోకి వెళితే.. నగరంలోని ఆత్మకూరు నిర్మలా ఇంగ్లీషుమీడియం స్కూల్లో సీబీఎస్ఈ పదవ తరగతి చదివిన విద్యార్థుల మార్కుల జాబితాలు ఏకమొత్తంగా అదృశ్యమయ్యాయి. మూడు నెలలు కావొస్తున్నా... తమ మార్కుల జాబితాలు ఇవ్వకుండా తిప్పుతున్న యాజమాన్యం వైఖరితో విసిగిపోయిన విద్యార్థులు, తల్లిదండ్రుల విచారణలో చావుకబురు చల్లగా తెలిసిపోయింది. ఢిల్లీనుంచి జూన్ 20న పోస్టులో వచ్చిన 82 మంది టెన్త్ విద్యార్థుల మార్కుల జాబితా బండిల్‌ను స్కూలు సిబ్బంది కార్యాలయంలో రత్న అనే ఉద్యోగి స్వీకరించి రిజిస్టర్ పోస్టల్ తాఖీదుపై సంతకం కూడా చేసినట్టు చెబుతున్నారు. అయితే ఆ తర్వాత ఆ బండిల్ కనిపించకుండా పోవడంతో సిబ్బంది అందరూ దానిని వెతికే పనిలో పడ్డారు. విద్యార్థులకు స్కూలు యాజమాన్యం ఫలితాల వెల్లడి సందర్భంగా ఇంటర్నెట్‌లో డిస్‌ప్లే అయిన మార్కుల జాబితాలను ప్రింట్లు తీసి.. వాటిని అటెస్టేషన్ చేసి ఇస్తోంది. ఎంఈఓ ఉషాకుమారి నిర్మలా స్కూల్ హెచ్ఎంను పిలిపించుకుని విచారణ చేశారు. అదృశ్యమైన మార్కుల జాబితా బండిల్ గురించి తాము ఇప్పటికే ఢిల్లీలోని సీబీఎస్ఈ, రీజినల్ కార్యాలయాలకు సమాచారమందించామని వివరణ ఇచ్చారు. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖాధికారి విచారించి... పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్మలా స్కూలు యాజమాన్యానికి సూచించారు.

ఏపీ అభివృద్ధిలో చెరగని సంతకం సీఎం చంద్రబాబు

జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్‌కుమార్, చిత్రంలో హెనీ క్రిస్టీనా తదితరులు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చెరగని సంతకం సీఎం చంద్రబాబు నాయుడు అని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. చంద్రబాబు సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సెప్టెంబరు 1వ తేదీని పురస్కరించుకుని గుంటూరు జిల్లా పరిషత్‌లో సోమవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత కేక్ కట్ చేశారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి కావటం సంతోషించ దగిన పరిణామం అన్నారు. దేశంలో ఉన్న ముఖ్యమంత్రులలో ఆయనే సీనియర్ అని అన్నారు. అంత సీనియారిటీ ఉన్నప్పటికీ ఆయా వేదికలపై ఆయన ప్రదర్శించే వినమ్రత నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శ ప్రాయం అన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా మార్చిన చంద్రబాబు మాత్రమే ఆంధ్రుల నూతన రాజధాని అమరావతిని తీర్చి దిద్దగలరని అన్నారు. రాయలసీమకు కూడా కృష్ణానీటిని తీసుకు వెళ్లిన ఆయన అపరభగీరథుడు అన్న కీర్తిని స్వంతం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రూరల్ ఎంపీడీవో బండి శ్రీనివాస్, ఏఓ శామ్యూల్ పాల్, పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కూచిపూడి మోహన్, జిల్లా అధ్యకులు పూర్ణచంద్రా రెడ్డి, ఓఎస్డీ శివన్నారాయణ, పరిపాలన అధి కారులు నిర్మల జ్యోతి, రామకోటయ్య, రాజా రత్నం,ఫైజుల్లా ఖాన్, క్యాంపు కార్యాలయ సిబ్బంది అత్తోట పృథ్వి, జగదీష్ పాల్గొన్నారు.

నేషనల్ ఎస్సీ ఫెలోషిప్‌పై సమీక్ష

ఏఎన్‌యూ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న నేషనల్ ఎస్సీ ఫెలోషిప్స్‌పై సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అధ్యయనం జరిగింది. ఢిల్లీ నుంచి యూజీసీ కో-ఆర్డినేటర్ వై.అశోక్ కుమార్ వర్సిటీని సందర్శించారు. వర్సిటీలో ఫెలోషిప్ తీసుకునే పరిశోధకులతో ఆయన మాట్లాడారు. ఫెలోషిప్స్ పొందేందుకు ఇబ్బందులు, మెరుగు తదితర అంశాలతో కూడిన అభిప్రాయాలను తీసుకున్నారు. వర్సిటీలో జేఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్ ఫెలోషిప్‌లను 16 మంది పొందుతున్నట్లు గుర్తించారు. వారి పరిశోధనలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం. సురేష్ కుమార్, కె.వీరయ్య, సీహెచ్ లింగరాజు, డాక్టర్ అంబేద్కర్ ఫెలోషిప్స్ పొందుతున్న పరిశోధకులతో మాట్లాడారు. అనంతరం వీసీ ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ జి. సింహాచలం, ఓఎస్డీ ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



వీసీ ఆచార్య గంగాధరరావుతో యూజీసీ ప్రతినిధులు

విద్యుత్‌శాఖలో తుది దశకు చేరిన ఉద్యోగుల విభజన

- జాబితా సిద్ధం చేసిన ఉన్నతాధికారులు

గుంటూరు, సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగుల విభజన ప్రక్రియ తుది దశకు చేరుకున్నది. ఈనెల 12న ఉద్యోగుల విభజన ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఉన్నతాధికారులు సూత్రప్రాయంగా ప్రకటించారు. ఇటీవల సంస్థలో జరిగిన సర్కిల్స్ పునఃర్విభజనపై అనేక ప్రాంతాల నుంచి స్వల్ప అభ్యంతరాలు రావటంతో ఆ దిశగా ఉన్నతాధికారులు కసరత్తు చేశారు. సర్కిల్స్ పునఃర్విభజనలో స్వల్ప మార్పులు, చేర్పులపై దృష్టి సారించి ఆ ప్రక్రియ పూర్తి చేశారు. తద్వారానే ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో జాప్యం జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సీఆర్‌డీఏ, గుంటూరు, పల్నాడు, బాపట్ల సర్కిల్‌లో ఇటీవల మార్పులు, చేర్పులతో పునర్విభజన చేస్తూ సీఎండీ పీ పుల్లారెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. సర్కిల్స్ పునఃర్విభజన జరిగి నెలలు గడుస్తున్నా ఉద్యోగుల విభజన ప్రక్రియలో తీవ్ర జాప్యం జరగటంపై ఉద్యోగుల్లో కొంత అసహనం వ్యక్తమవుతోంది. దాంతో సీఎండీ పీ పుల్లారెడ్డి, టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణయాదవ్‌లు ఉద్యోగుల విభజనపై కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా విభజనతో ఉద్యోగులను కొత్త సర్కిల్స్, డివిజన్ కార్యాలయాలకు బదిలీ చేయనున్నారు. ఇప్పటికే ఉద్యోగులకు బదిలీలపై ఆప్షన్స్ ప్రక్రియ చేపట్టిన అధికారులు ప్రస్తుతానికి పెండింగ్‌లో పెట్టారు. ఈనెల రెండో వారంలోనే ఉద్యోగుల విభజన ప్రక్రియ కూడా దాదాపు పూర్తి చేయనున్నట్లు సమాచారం. తద్వారా పలువురు ఉద్యోగులకు స్థానచలనాలు తప్పవు.

ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ: డ్రైవర్ మృతి



దాసరి శివయ్య దాసు (ఫైల్ ఫొటో)

నకరికల్లు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): అడ్డరోడ్డు నుంచి నరసరావుపేట మార్గంలో అడ్డరోడ్డు - దేచవరం రహదారికి సమీపాన సోమవారం ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయ పడి నరసరావుపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. దర్శి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన దాసరి శివయ్యదాసు ఆదివారం నుదురుపాడులోని ఇంటి సామగ్రిని తీసుకెళ్లాడు. తిరిగి ధర్మవరం ఆటోలో వస్తున్నాడు. ఉదయం బొమ్మరాజుపల్లి నుంచి గుంటూరు వెళ్లే ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొంది. సమాచారం తెలుసుకున్న నరసరావుపేట ఆర్టీసీ డీఎం బి.శ్రీనివాసరావు పరిస్థితిని సమీక్షించారు. నకరికల్లు ఎస్ఐ చల్లా సురేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని అదృశ్యంపై ఫిర్యాదు

దాచేపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ విద్యార్థిని కన్పించకుండా పోవడంతో పాఠశాల సిబ్బంది దాచేపల్లి పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ పాపారావు వివరాల మేరకు.. మండలంలోని నారాయణపురం గ్రామంలోని ఫాతిమా మాత ఇంటిగ్రేటెడ్ స్పెషల్ స్కూల్ హాస్టల్ నుంచి రాత్రి 9.30 గంటలకు విద్యార్థిని జినుగు మహేశ్వరి(17) కనిపించకుండా పోయింది. స్కూల్ సిబ్బంది వెతికించినప్పటికీ ఫలితం లేక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని ఆచూకి తెలిసిన వారు ఎస్ఐ: 80990 71585, ఎస్‌హెచ్‌వో 94407 96239 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

'బర్లీ'కి గోడౌన్లు కావలెను!

(5వ పేజీ తరువాయి)

మార్క్‌ఫెడ్ చెబుతోంది.

ఇంకా రైతుల వద్ద లక్ష క్వింటాళ్లు..

రైతుల వద్ద ఇంకా లక్ష క్వింటాళ్ల వరకు బర్లీ పొగాకు నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఒక్క బాపట్ల జిల్లాలోనే 1.08 లక్షల క్వింటాళ్లను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది. గుంటూరు జిల్లాలో 23,500, పల్నాడులో 17,300, ప్రకాశం జిల్లాలో 12,800 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసిన బర్లీ గోడౌన్‌లకు చేరింది. నాలుగు జిల్లాల పరిధిలో 8,500 మంది రైతులకు మేలు జరిగింది. అధికారుల లెక్కల ప్రకారమే బర్లీని అమ్ముకోవడం కోసం రిజిష్టర్ చేసుకున్న రైతుల సంఖ్యే ఇంకా 8,000 వరకు ఉండగా, ఒక్క బాపట్ల జిల్లాలోనే 5,800 మంది వరకు రైతులు తమ వంతు కోసం వేచి ఉన్నట్లు సమాచారం. గోడౌన్‌లు అందుబాటులో లేకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. మరో వైపు ఇప్పటికే దాదాపు ప్రభుత్వ గోడౌన్‌లన్నింటిలోనూ బర్లీ నిల్వలే పూర్తిస్థాయిలో దర్శనమిస్తున్నాయి. నెలల తరబడి అక్కడ నిల్వ ఉంచడం, నిత్యం పర్యవేక్షణ కూడా కీలకం కానుంది. ఇప్పటికే ఒకటి రెండు చోట్ల పొగాకు బేళ్లు దెబ్బతిన్నట్లు తమ దృష్టికి వచ్చిందని యంత్రాంగం చెబుతోంది. మరో వైపు ఖరీఫ్ దిగుబడుల నాటికి గోదాముల అవసరం మరింతగా ఉండనుంది.

ప్రయాణికుడి కోసం.. కిలోమీటరు వెనక్కి వెళ్లిన రైలు

గుంటూరు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రయాణికుడు ప్రమాదవశాత్తూ కిందపడిపోవడంతో.. అతనిని ఆస్పత్రికి తరలించేందుకు అదే రైలుని కిలోమీటరుకుపైగా వెనక్కి నడిచింది. ఈ సంఘటన సోమవారం రాత్రి గజ్జలకొండ - మార్కాపురం సెక్షన్‌లో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. రేపల్లెకు చెందిన ఒక కుటుంబం రైలు నంబరు 17211 మచిలీపట్నం - యశ్వంత్‌పూర్ కొండవీడు ఎక్స్‌ప్రెస్‌లో గుంటూరు నుంచి బయలుదేరింది. రైలు గజ్జలకొండ దాటిన తర్వాత జనరల్ బోగీలోని ప్రయాణికుడు చేతులు కడుక్కొనే సమయంలో అదుపు తప్పి కిందపడిపోయాడు. ఇది గమనించిన అతని కుటుంబ సభ్యులు అలారం చైన్ లాగడంతో రైలు కిలోమీటర్ దూరం ప్రయాణించాక ఆగింది. రైల్వే సిబ్బంది జనరల్ కోచ్ వద్దకు చేరుకొని విచారించి ప్రయాణికుడు కిందపడిపోయాడని తెలుసుకొన్నారు. కంట్రోలింగ్ విభాగానికి సమాచారం ఇచ్చారు. దీంతో ఆ మార్గంలో మరో రైలుకు సిగ్నల్ ఇవ్వకుండా.. చర్యలు తీసుకొని క్షతగాత్రుడిని వెతుక్కొంటూ కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ని వెనక్కు నడిపారు. కిలోమీటర్ వెనక్కు వెళ్లిన తర్వాత క్షతగాత్రుడు కనిపించడంతో రైలులో ఎక్కించుకొని మార్కాపురం రైల్వేస్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుంచి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ కారణంగా మార్కాపురంలో రైలు 20 నిమిషాల పాటు నిలిచిపోయింది. ఈ ఘటనపై ఆర్పీఎఫ్ సిబ్బంది విచారణ జరుపుతున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.70
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

38,663 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 40,877 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 38,663 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,718 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	14200
నెంబరు. 5	10000	13400
273	10000	13600
341	10000	15300
4884	---	---
సూపర్ 10	---	---
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15400
షార్క్-1	----	----
బ్యాడిగి 355	10000	14600
దేవనూరు డీలక్స్	10000	13800
ఆర్మూరు	9800	12200

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	14200
నెంబరు. 5	10000	13500
273	---	---
341	11000	15500
4884	10000	13500
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15300
బ్యాడిగి 355	10000	14500
దేవనూర్ డీలక్స్	10500	13500
ఆర్మూరు	---	---
తాలుకాయలు	5000	7800

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

13న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

మాచర్ల రూరల్, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఈ నెల 13న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన సివిల్ జడ్జి శ్రీనివాస్‌కళ్యాణ్ సోమవారం కోరారు. అదాలత్‌లో సివిల్, భరణం, గృహ హింస, విద్యుత్, రాజీ చేయదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు.

సంక్షిప్తం...

● దుర్గి: దుర్గి మండల తహసీల్దార్‌గా జి.కరుణకుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రత్తిపాడు మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు మాచర్ల తహసీల్దార్ బి.కిరణ్‌కుమార్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు.

● నకరికల్లు: నకరికల్లు ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలతో పీఆర్‌ఏఈ కే సురేష్‌ను నియమిస్తూ జడ్పీ సీఈవో వీ జ్యోతిబసు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో జీ కాశయ్య సెప్టెంబరు 1 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు బాపట్ల ఈటీసీలో నిర్వహించే శిక్షణకు హాజరు కావాల్సిరావటంతో సురేష్‌ను ఎంపీడీవోగా నియమించారు.

● మాచవరం: పిల్లుట్ల గ్రామంలో కేజీబీవీలో విద్యార్థినులకు లింక్ వర్కర్స్ స్కీమ్, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ సూపర్‌వైజర్ ఎం విశ్వేశ్వరరావు, ప్రిన్సిపాల్ సునీత, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

● గురజాల టౌన్: జీవిత బీమా సంస్థ 69వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని బ్రాంచ్ ఆఫీసులో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్ ఫిరోజు, ఏవో శర్మ తదితరులు పాల్గొన్నారు.

● రెంటచింతల: రెంటచింతలలోని అంబేద్కర్‌కాలనీ మండల పరిషత్ పాఠశాలలో 3వ తరగతి విద్యార్థి డేగల మెర్సీకి శస్త్రచికిత్స నిమిత్తం టీడీపీ నేత ఆదూరి ఇన్నారెడ్డి రూ.5వేల ఆర్థికసాయం చేసినట్లు హెచ్‌ఎం శ్రీనివాసరావు చెప్పారు.

● కూటమి ప్రభుత్వం ఎవరి పింఛన్లను రద్దు చేయలేదని, యథావిధిగా పింఛన్లు పంపిణీ చేసినట్లు టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి చెప్పారు. రెంటచింతలలో పింఛన్ల పంపిణీలో పార్టీ నేతలతో పాల్గొన్నారు. ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరావు, పార్టీ నేతలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

● కారంపూడి: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను టీడీపీ నేతలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, తుపాకుల రత్తయ్య, రహీం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని తదితరులు పాల్గొన్నారు.

● బెల్లంకొండ: పాపాయపాలెంలో టీడీపీ నాయకుడు రాజేష్ ఆధ్వర్యంలో పింఛన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిద్దల నాగమల్లేశ్వరరావు, సిద్దల ప్రసాదు, దానయ్య, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల టౌన్: లబ్ధిదారుల గృహాలకు వెళ్లి టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జిలు బండ్ల శ్రీనివాసరావు, బ్రహ్మం, కౌన్సిలర్ చందు గౌడ్ పాల్గొన్నారు.

● సత్తెనపల్లి రూరల్: సత్తెనపల్లి మునిసిపాలిటీలో గ్రామ పంచాయతీల విలీన ప్రక్రియను నిలిపివేయాలని కోరుతూ మండలంలోని గండ్లూరు, భీమవరం గ్రామాల ప్రజలు సోమవారం కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సత్తెనపల్లి ఆర్డీవో, మునిసిపల్ కమిషనర్‌లకు కూడా వినతిపత్రాలు అందజేశారు. వారిలో నలజాల కృష్ణప్రసాదు, బీ వెంకటేష్, సయ్యద్ మాబూ సైదా, అచ్చి వెంకటేశ్వర్లు, కొల్లు మల్లేశ్వరరావు, పాలేటి పిచ్చయ్య, భూపతిరావు, గడ్డం బ్రహ్మానందం ఉన్నారు.

● రెంటచింతల: బీజేపీ నేత దాత ఇగుటూరి రాజశేఖర రెడ్డి ఔదార్యంతో మండల పరిషత్ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.లక్ష కేటాయించడం అభినందనీయని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రెంటాలలో పాఠశాలకు రూ.లక్షతో నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో 2 శివనాగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, చేర్రెడ్డి కోటిరెడ్డి, కిరణ్, రాజ్‌కుమార్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

● సత్తెనపల్లి రూరల్: మండలంలోని కట్టమూరుకు చెందిన టీడీపీ నాయకుడు మందడి చెంచయ్య మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మందడి పున్నారావు, మక్కపాటి రామచంద్రరరావు, తదితరులు నివాళులర్పించారు.

● పెదకూరపాడు: ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల్లో జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, బెల్లంకొండ రామగోపాలరావు, మక్కెన సాగ ర్, ఏరువ బాలిరెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, షేక్ అబ్మల్లా తదితరులు పంపిణీలో పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి

● జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి

రాజుపాలెం, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): భూమి ఆరోగ్యంగా ఉండాలంటే రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి తెలిపారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో లీడ్ ప్రిన్సిపాల్ సైంటిస్టులు డాక్టర్ నాగ మాధురి, శ్రీలేఖలతో కలిసి సోమవారం మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన రైతు నాగేశ్వరరావు పొలంలో కూరగాయలు, పంటల సాగు విధానాలను పరిశీలించారు. కార్యక్రమంలో యూఏఎస్ మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, డివిజనల్ వ్యవసాయ అధికారి మస్తానమ్మ, అదనపు డీపీఎం ప్రేమ్‌రాజ్, వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మాచర్ల రూరల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మాచర్ల పట్టణ శివారులోని మండాది బోడు వద్ద చోటుచేసుకుంది. వెల్దుర్తి మండలం మండాదికి చెందిన పోకూరి రామచంద్రయ్య (72) సోమవారం సాయంత్రం సమయంలో మండాది నుంచి మాచర్ల పట్టణానికి కాలి నడకన వస్తుండగా వెనుకగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటన తీవ్ర గాయాలతో రామచంద్రయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాచర్ల పట్టణ పోలీసులు సంఘటనా ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి.. రూ.5 లక్షల అపహరణ

మాచర్ల టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తిపై దాడి చేసి రూ.5లక్షలు అపహరించిన సంఘటన మాచర్ల పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు... మంగళగిరి పట్టణం లక్ష్మీనరసింహ కాలనీకి చెందిన అవ్వారు మహేష్ తాకట్టు పెట్టిన బంగారు కొనే కంపెనీలో గుమ్మస్తాగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఆన్‌లైన్‌లో పట్టణంలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో 67 గ్రాముల బంగారం అమ్మకంకు ఉందని ఫోన్ రావడంతో కంపెనీ నిర్వాహకులు మహేష్‌కు రూ.5 లక్షల నగదు ఇచ్చి మాచర్లకు పంపారు. కాగా మహేష్ మాచర్లకు వచ్చి సదరు వ్యక్తికి ఫోన్ చేయడంతో అతను సాగర్ రోడ్డులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రమ్మని చెప్పారు. మహేష్ అక్కడకు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి మహేష్‌ని బెదిరించి, అతనిపై దాడి చేసి రూ.5 లక్షలను అపహరించుకొని వెళ్లారు. దీనిపై బాధితుడు మహేష్ పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగురాళ్లలో స్త్రీ శక్తి హోరు

● 35 వేల మంది మహిళలు హాజరు
● పులకించిన పల్నాడు
● ఎమ్మెల్యే యరపతినేనిపై మంత్రుల ప్రశంసలు



స్త్రీ శక్తి విజయోత్సవ సభకు హాజరైన మహిళామణులు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్లలో సోమవారం కొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీ శక్తి మహాసభ సూపర్‌సక్సెస్‌గా నిలిచింది. సుమారు 35వేల మంది మహిళలు ఒకేచోటచేరి తమ సమైక్య శక్తిని ప్రదర్శించడంతో సభా ప్రాంగణం హోరెత్తింది.

గౌరవ వందనం స్వీకరించిన హోంమంత్రి:

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఎమ్మెల్యే యరపతినేని, మంత్రి గొట్టిపాటి, గుంటూరు-2 ఎమ్మెల్యే గల్లా మాధవి, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తదితరులతో కొద్దిసేపు జిల్లాలో శాంతిభద్రతలపై చర్చించారు.

కిటకిటలాడిన పట్టణం

పిడుగురాళ్ల స్త్రీ శక్తి విజయోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు నేతల ర్యాలీ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి ప్రారంభమైంది. మొదట ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కిన హోం మంత్రి అనిత, మరికొంత మంది మహిళలతో కలిసి జీరో టిక్కెట్ తీసుకున్నారు. ఆర్టీసీ బస్సులో కొంత దూరం హోంమంత్రి అనిత, మహిళలు, నేతలు ప్రయాణం చేశారు. అనంతరం ఓపెన్ టాప్ వాహనంలో పట్టణ వాసులకు, నాయకులకు అభివాదం చేస్తూ ప్రారంభమైన ర్యాలీ సభా వేదిక వద్దకు కొనసాగింది.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు మెమెంటోను అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

విజయోత్సవ సభకు కదిలిన ఇంటికో మహిళ

స్త్రీశక్తి విజయోత్సవ సభకు గురజాల నియోజకవర్గంలోని 35 వేల మందికి పైగా మహిళలు హాజరయ్యారు. సరాసరి సగటున ఇంటికో మహిళ సభ సక్సెస్ చేయడంలో భాగస్వామ్యమయ్యారు.

పిడుగురాళ్లలో గతంలో జానపాడు రోడ్డులో ఎమ్మెల్యే యరపతినేని జరిపిన అనేక సభలకు దీటుగా ప్రత్యేకంగా మహిళలతోనే స్త్రీ శక్తి విజయోత్సవ సభ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కొట్టినట్లు అయింది. సభ అనంతరం పొదుపు సంఘం మహిళలకు మంత్రులు అనిత, రవికుమార్, ఎమ్మెల్యే యరపతినేని చెక్కు అందజేశారు. అనంతరం మంత్రులు అనిత, గొట్టిపాటితో పాటు ఎమ్మెల్యే మాధవి, కొమ్మాలపాటి పలువురిని ఎమ్మెల్యే యరపతినేని, తనయుడు నిఖిల్‌లు జ్ఞాపికలతో సత్కరించారు.

విజయోత్సవ వేదికపై మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, దాచేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ భారతి, చల్లగుండ్ల సీత, పరుచూరి వెంకట రమణ, పాదర్తి రాజేశ్వరి, నెల్లూరి శివనాగేంద్రం, మున్సిపల్ వైస్‌చైర్మన్ వున్నం భారతి, తెలుగు మహిళ నజీమూన్, రావి వెంకటరమణ, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రాజశేఖర్‌రెడ్డిలు ఆశీనులయ్యారు. కార్యక్రమంలో యువనేత నిఖిల్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, పాండురంగ శ్రీను, వడ్లవల్లి సర్వేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ తురకా వీరస్వామి, కనిగిరి శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, బడిగుంచల వెంకటేశ్వర్లు, పిల్లి చెన్నారావు, పణితి రవి, బెల్లంకొండ భద్రి, జనసేన నేతలు కటకం అంకారావు, కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాశింసైదా, బీజేపీ నేతలు వెంకయ్య, కట్టమూరి కాశీవిశ్వనాదం, వేముల వినోద్‌రెడ్డి, షేక్ బాబావలి, సయ్యద్ అమీర్‌అలి, వున్నం సురేష్, ముప్పాళ్ల సాంబయ్య, మాజీ ఎంపీపీ నారాయణ, జొన్నలగడ్డ శ్రీను, బొల్లా శ్రీను, ఎల్‌వీఆర్, ముప్పన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భారీగా గణనాథుల నిమజ్జనాలు



నిమజ్జనం చేస్తున్న వినాయక విగ్రహం, నిమజ్జనానికి తరలివచ్చిన భారీ గణనాథుడు

అమరావతి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలోని పలు గ్రామాలు, పట్టణాల నుంచి వివిధ రూపాలలో భక్తులచే పూజలు అందుకున్న భారీ గణనాథులు నిమజ్జన కార్యక్రమానికి వివిధ వాహనాలలో అమరావతి వస్తున్నాయి. సోమవారం ఉదయం 2గంటల నుంచి అమరావతిలోని నిమజ్జన ప్రదేశానికి చేరుకున్నాయి. భారీ సంఖ్యలో విగ్రహాలు రావడంతో సుమారు అర కిలోమీటరు పొడవున విగ్రహాలు బారులుతీరాయి. గంటల తరబడి నిమజ్జనానికి వేచి ఉండాల్సిన పరిస్థితి.

అచ్చంపేట మండలంలో...

అచ్చంపేట: అచ్చంపేటలోని అంకమ్మతల్లి ఆలయం వద్ద వినాయకుని సోమవారం చామర్రు వద్ద నిమజ్జనం చేసేందుకు భక్తులు తరలించారు. అచ్చంపేట పంచాయతీ కార్యాలయం వద్ద గణనాధునికి పూజలు చేశారు. చామర్రు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

ఏపీ జెన్కోలో...

రెంటచింతల: ప్రాజెక్టులో నిర్దేశించిన లక్ష్యాన్ని మించి విద్యుదుత్పత్తి జరగాలని టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్‌ఈ కె.వెంకటరమణ కోరారు. ప్రాజెక్టులో గణనాధునికి ప్రత్యేక పూజలుచేసి భారీ ఊరేగింపుతో కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. అలాగే 5 కేజీల లడ్డూను రూ.65వేలకు కిరణ్, సతీష్‌బాబులు పాడుకున్నారు. కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు, ఈఈ సుబ్రహ్మణ్యం, రత్తయ్య, గిరిబాబు, సుబ్బారావు, రాజేష్ పాల్గొన్నారు.

సంబరాల్లో పాల్గొన్న టీడీపీ నేత కేశవరెడ్డి

మాచర్లటౌన్: మాచర్లలో జరిగిన చవితి పూజల్లో టీడీపీ సీనియర్ నాయకుడు యెనుముల కేశవరెడ్డి పాల్గొన్నారు. చవితి ఉత్సవాలకు సుమారు రూ.10లక్షల నగదును కేశవరెడ్డి అందజేశారు. స్వేచ్ఛగా చవితి వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ఉత్సవకమిటీల కు కేశవరెడ్డి 31వార్డులు, దుర్గి మండలంలోని పోలేపల్లి, దుర్గి, మాచర్ల మండలంలోని కొత్తపల్లి, తాళ్లపల్లి, రాయవరం గ్రామాలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు.



మాచర్ల: చవితి వేడుకల్లో కేశవరెడ్డి పూజలు

● సత్తెనపల్లి: గాంధీబొమ్మ సెంటర్‌లో జరిగిన పూ జా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కన్నా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విగ్రహాన్ని నిమజ్జనోత్సవానికి తరలించారు. పూజా కార్యక్రమాల్లో ఆతుకూరి నాగేశ్వరరావు, జానీబాబు, డి.నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్యనేతలు పాల్గొన్నారు.

● దాచేపల్లి: వినాయక విగ్రహాల నిమజ్జన తరలింపు కార్యక్రమం కోలాహలంగా కొనసాగుతున్నాయి. గణపతి లడ్డును తంగెడ గ్రామంలో జి.శ్రీనివాసరావు రూ.30వేలు, చెవల శివయ్య రూ.50వేలు, కె.పెదసుభానీ రూ.30వేలు, టి.నాగేశ్వరరావు రూ.30వేలు, టి.శ్రీనివాసరావు రూ.32వేలు, దాచేపల్లి శ్రీఅంకమ్మ తల్లి దేవస్థానం వద్ద చిన్నం శివ రూ.30వేలకు లడ్డూను పాడుకున్నారు. ఆంధ్రా సిమెంట్ ఫ్యాక్టరీలో వినాయకుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రా సిమెంట్ ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, హెచ్‌ఆర్ హెడ్ మణిప్రసాదు, హెచ్‌వోడీలు, కార్మికులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

● నకరికల్లు: నకరికల్లులో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన ఉత్సవంలో బాలికల భరతనాట్యం ఆకట్టుకుంది. కాగా ఇక్కడ జరిగిన వినాయకుని లడ్డూను వేలంలో మాడిశెట్టి సుబ్బారావు రూ.1.51 లక్షలకు పాడుకున్నాడు.

● విజయపురిసౌత్: గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక డౌన్ మార్కెట్‌లోని వినాయకుని విగ్రహం వద్ద భక్తులకు అన్నదాన నిర్వహించారు.

● గురజాల టౌన్: పట్టణంలోని ముక్కంటేశ్వరస్వామి సెంటర్ వద్ద ముక్కంటేశ్వర ఫ్రెండ్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాన్ని సోమవారం నిమజ్జనం చేశారు. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని రూ.30 వేలకు మహారసు నరేంద్ర దక్కించుకున్నారు.

● కారంపూడి: మండలంలోని చింతపల్లిలో వినాయకుని విగ్రహాన్ని చిరుతిండి ప్యాకెట్లతో అలంకరించారు. ఉత్సవాలలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, నేలపాటి శివప్రసాద్, గమిడి పూర్ణయ్య, పంగులూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

140 టన్నుల యూరియా పంపిణీ

అమరావతి, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని మూడు పీఏసీఎస్‌లలో రైతులకు సోమవారం 140టన్నుల యూరియా పంపిణీ చేశారు. యూరియాకు కొరత ఉందన్న భయంతో కొందరు రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారు. ప్రతి యూరియా గోడౌన్ వద్ద యూరియా కోసం రైతులు బారులుదీరుతున్నారు. నరుకుళ్లపాడు పీఏసీఎస్‌లో 880, మునగోడులో 1760, పెదమద్దూరులో 440 బస్తాల యూరియా రైతులకు అమ్మినట్లు సీఈవోలు రాజేశ్వరి, వెంకటేశ్వరరావు తెలిపారు.

విజన్ గల నాయకుడు చంద్రబాబు

బెల్లంకొండ, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు విజన్‌గల నాయకుడని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి మస్తాన్ షరీఫ్ అన్నారు. సోమవారం బెల్లంకొండ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలంలో నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సర్పంచ్ జ్యోతి సముద్రం, అక్కడ వెంకటరామిరెడ్డి, వెన్నా సీతారామిరెడ్డి, గుడిసె కొండయ్య, ఆనంద్, జానీ, రసూల్, మజీద్, సుభానీ, అహమ్మద్ పాల్గొన్నారు.

దార్శనికుడు చంద్రబాబు

క్రోసూరు, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ఊపిరిగా పాలన సాగించిన దార్శనికుడని నియోజకవర్గ టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం క్రోసూరులో వారు విలేకరులతో మాట్లాడారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కాంద్రు కాశయ్య, వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ దుద్దుల యోహాన్, మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా అభివృద్ధికి, సంక్షేమానికి, టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అనుముల వెంకట రామిరెడ్డి, పరిశ రాంబాబు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 20వ వార్డులో సోమవారం ఆయన మునిసిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులతో కలసి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వార్డులో ఇంటింటికి వెళ్ళి కన్నా పింఛన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్, ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, పలువురు కూటమి నేతలు, టీడీపీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పట్టణంలోని 13వ వార్డు సచివాలయంలో రూ.15.55 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు భవనాన్ని ఎమ్మెల్యే కన్నా సోమవారం ప్రారంభించారు. అదనపు భవనం సచివాలయ ఉద్యోగులకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం 15వ వార్డు సుద్దబావి వద్ద రూ.35లక్షలతో నిర్మించిన పురపాలక సంఘ వాహనాల షెడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎలినేడి రామస్వామి, పోట్ల ఆంజనేయులు, మునిసిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్, దరువూరి నాగేశ్వరరావు, మస్తాన్‌వలి తదితర టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ ఒక్కరికీ పింఛన్ నిలిపి వేయలేదు

● డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి



దివ్యాంగుడికి ఇంటి వద్దే పింఛన్ అందిస్తున్న డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి

నకరికల్లు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఏ ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను నిలిపివేయలేదని, ఆగస్టు నెలలో పింఛన్ పొందిన ప్రతి ఒక్కరికీ సెప్టెంబరులో కూడా పింఛన్‌ను పంపిణీ చేసినట్టు డీఆర్‌డీఏ పీడీ, నకరికల్లు మండల ప్రత్యేక అధికారి పీ ఝాన్సీరాణి స్పష్టంచేశారు. సోమవారం నకరికల్లు మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నకరికల్లు మండలంలో మొత్తం 9,442 పింఛన్లు ఉన్నాయని, వీటన్నింటినీ పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంగవైకల్యంపై 92మందికి నోటీసులు జారీచేయగా 77మంది అప్పీలు చేసుకున్నారని తెలిపారు. 15 మంది అప్పీలు చేసుకోవాల్సి ఉందన్నారు. నోటీసులు జారీచేసినవారికి, అప్పీలు చేసుకోని వారికి అందరికీ పింఛన్‌లు అందజేస్తున్నట్టు ఝాన్సీరాణి వివరించారు. ఆమెతోపాటు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో కే సురేష్, డిప్యూటీ ఎంపీడీవో కేవీఎస్ ప్రసాదు, పీఎస్ కొమ్మవరపు అప్పారావు, వెల్ఫేర్ అసిస్టెంట్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పింఛన్లపై వైసీపీ విష ప్రచారం

● ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్లలో పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అంతకు ముందున్న పింఛన్ కంటే పెంచి పింఛన్‌దారుడి ఇంటివద్దకే వెళ్లి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని 8వ వార్డులో పింఛన్ల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ హయాంలో అడ్డగోలుగా పింఛన్లను దోచేశారన్నారు. నిజమైన అర్హులకే పింఛన్ అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందే తప్ప దివ్యాంగుల పింఛన్లను నిలిపివేయడం, రద్దు చేయడం వంటివి చేయదన్నారు. పింఛన్‌దారులు కూడా వాస్తవాన్ని గ్రహించి వైసీపీ నేతల కల్లబొల్లి మాటలను నమ్మొద్దన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కేవీ సుబ్బారావు, కమిషనర్ ఐ శ్రీనివాసులు, పాండురంగ శ్రీను, షేక్ బాబావలి, సయ్యద్ అమీర్‌అలి, కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాశింసైదా, పిల్లి చెన్నారావు, మందా డేవిడ్ పాల్గొన్నారు.

చంద్రబాబు పాలన భేష్..

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 30 ఏళ్ల క్రితం 1995 సెప్టెంబరు 1న తొలిసారి ప్రమాణస్వీకారం చేశారని, మూడు దశాబ్దాల కాలంలో నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అరుదైన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే యరపతినేని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు సంస్కరణలతో రాష్ట్ర ప్రజలు, మహిళలు ఎన్నో సంక్షేమ పథకాలను అందుకున్నారన్నారు. ప్రజల వద్దకే పాలన తెచ్చిన మొదటి సీఎంగా చంద్రబాబు ముందుంటారని, ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి కార్యక్రమంతో ఎన్నో పల్లెలు, పట్టణాలలో వేల కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. పేదవాని ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్, నదుల అనుసంధానంతో మెట్ట పొలాలకు సాగు నీరు అందిస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడన్నారు.

చంద్రన్న పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, సెప్టెంబరు 1 (ఆం ధ్రజ్యోతి): తెలుగు రాజకీయ చరిత్రలో మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సోమవారం కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పని చేస్తూ ప్రజా పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిన చంద్రబాబు నిజంగా విజన్‌తో పాలన ఎలా ఉండాలో నిరూపించారన్నారు. చంద్రబాబు ఆలోచనలు విజన్‌తో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.

8 గ్రానైట్ లారీలు స్వాధీనం

కారంపూడి, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా మార్టూరు నుంచి మహారాష్ట్రకు బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీలను సోమవారం తెల్లవారుజామున మాచర్ల - నరసరావుపేట రహదారిలో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు 8 లారీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ లారీలను కారంపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఓపెన్ స్కూల్ 10వ తరగతికి 15న తుది గడువు

నకరికల్లు, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి పరీక్షలు రాసేందుకు ఈ నెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని నకరికల్లు వంగా వెంకటరెడ్డి జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం జాలాది శ్రీనివాసరావు తెలిపారు. స్టడీ, టీసీ, ఆధార్, 4 పాసుపోర్టు ఫొటోలు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. 19సంవత్సరాల లోపు వయస్సుగల వారు ఐతే వారి తల్లి ఆధార్, బ్యాంక్‌ఖాతా జిరాక్స్ అదనంగా తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 8328039212లో సంప్రదించాలని సూచించారు.

కులం పేరుతో దూషించి, దాడిచేసిన వ్యక్తులపై కేసు

పెదకూరపాడు, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గిరిబాబు సోమవారం తెలిపారు. మండలంలోని లగడపాడు గ్రామానికి చెందిన వెలసిల రత్నబాబు పెదకూరపాడుకు చెందిన బీజే షేక్ సైదా దగ్గర పని చేస్తున్నాడు. గత నెల 27వ తేదీన డీజే బాక్సులను అమరావతి మండలంలోని మండెపూడి వినాయకచవితి సందర్భంగా తీసుకొనివెళ్తున్న క్రమంలో పెదకూరపాడుకు చెందిన షేక్ ఆసిఫ్, షేక్ హర్షివ్, షేక్ బాజీ, ధరణికోట చరణ్‌లు కులం పేరుతో దూషించారని, 28వ తేదీ రాత్రి పెదకూరపాడులోని సైదా ఇంటి వద్ద కూర్చొని ఉండగాపై నలుగురు వచ్చి నువ్వు ఎస్సీ కులానికి చెందిన వాడవు, మా వారి ఇంటి వద్ద కూర్చుంటావా? అని తిట్టి కొట్టి గాయపరిచినట్లు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్‌ఐ వివరించారు.

స్త్రీ శక్తి సభకు తరలివెళ్లిన మహిళలు

దాచేపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్త్రీ శక్తి సభకు మహిళలు వేలాదిగా తరలి వెళ్లారు. సోమవారం పిడుగురాళ్ళ పట్టణంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ప్రముఖులు సభకు హాజరు కానున్నారు. దాచేపల్లి మండలం నుంచి, వడియరాజుల కాలనీ నుంచి మూడు వందల ఆటోలు, బస్సులు, ప్రైవేట్ వాహనాలు, జీపులు, కార్లు, ద్విచక్ర వాహనాల్లో వేలాదిగా తరలి వెళ్లారు. 6వ వార్డు కౌన్సిలర్ వేముల కృష్ణ నాయకత్వంలో ఐదు వందల మందికి పైగా మహిళలు తరలివెళ్లారు.

● గురజాల టౌన్: పిడుగురాళ్ళలో జరిగిన స్త్రీశక్తి పథకం సభకు గురజాల పట్టణ, మండలంలోని గ్రామాలనుంచి అధికసంఖ్యలో మహిళలు తరలివెళ్లారు.

● మాచవరం: పిడుగురాళ్ళలో జరిగిన స్త్రీశక్తి బహిరంగ సభకు మాచవరం మండలం నుంచి భారీ సంఖ్యలో మహిళలు, టీడీపీ శ్రేణులు తరలి వెళ్ళాయి.

చలో విజయవాడకు తరలివెళ్లిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు

క్రోసూరు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో పిలుపు నిచ్చిన చలో విజయవాడ కార్యక్రమానికి క్రోసూరు మండలం నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు సోమవారం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. చలో విజయవాడకు తరలి వెళ్ళిన వారిలో గోళ్ళ నరసింహారెడ్డి, సాతులూరి రాఘవ, పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అందుబాటులో ఎరువులు: ఏవో

నకరికల్లు సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు జీడీసీఎంఎస్‌లో యూరియాతోపాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కోడిరెక్క దేవదాసు తెలిపారు. సోమవారం ఆయన డీసీఎంఎస్‌ను తనిఖీ నిర్వహించి ఎరువుల వివరాలను వెల్లడించారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో యూరియా పంపిణీకి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. నకరికల్లు పీఏసీఎస్‌కు మంగళవారం యూరియా రానున్నట్లు వెల్లడించారు. రైతులు సొసైటీలో జీడీసీఎంఎస్‌లో కావలసిన ఎరువులను ప్రభుత్వ ధరకు పొందవచ్చునని ఏవో తెలిపారు.



రైతులకు ఎరువులను పంపిణీ చేస్తున్న ఏవో దేవదాసు



సభా వేదిక వద్దకు ఓపెన్ టాప్ జీప్‌లో ర్యాలీగా వెళ్తున్న మంత్రులు అనిత, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు యరపతినేని, మాధవి తదితరులు

సెప్టెంబరు 1తోనే రాష్ట్రంలో కీలక మార్పు : ఎమ్మెల్యే యరపతినేని

నాయకురాలు నాగమ్మ దగ్గర నుంచే.. మహిళలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చే పల్నాడు గడ్డపై.. మరో మహిళా ప్రభంజనాన్ని స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభతో చూస్తున్నానని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. సెప్టెంబరు 1వ తేదీ తన రాజకీయ జీవితంలో మరుపురాని ఘట్టమన్నారు. ఆగస్టు 21, 1995న వైశ్రాయ్ హోటల్ వద్ద జరిగిన ఘటన నుంచి సెప్టెంబరు 1న చంద్రబాబు మొదటిసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఘటన మర్చిపోలేనిదన్నారు. 2013 సెప్టెంబరు 1న పొందుగల వద్ద ఆత్మగౌరవ యాత్రతో రాష్ట్రంలోనే టీడీపీ జెండా రెపరెపలాడేందుకు దోహదపడిందన్నారు. ఆనాడు ఎంతో మంది పార్టీ పెద్దలు చంద్రబాబు పర్యటనకు వెనుకంజ వేసినా.. తాను చూపిన భరోసా పర్యటన ఆసాంతం విజయవంతమైందన్నారు. రాష్ట్రం, రాజధాని ప్రాంత మహిళలపై వైసీపీ నేతలు అసభ్యకర పోస్టులు పెడుతున్నారన్నారు. తల్లిని, చెల్లిని బజారున పెట్టిన జగన్ రాష్ట్రంలో మహిళలకు ఇంకేమి గౌరవం ఇస్తాడని ప్రశ్నించారు. దళిత తేజం, సీమంతం, షష్టిపూర్తి, పసుపు కుంకుమ పెట్టిన విషయాన్ని గుర్తుచేస్తూ సంక్రాంతి నుంచి పిడుగురాళ్లలోని ప్రతి కుటుంబానికి ఒక సిలిండర్‌ను ఉచితంగా అందజేస్తానని ప్రకటించారు. ఆనాడు ఎన్టీఆర్, ఆ తర్వాత చంద్రబాబు, లోకేశ్ ఇప్పుడు స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఒకే వేదికపై జరుగడం మరో విశేషమన్నారు. పురుషులకు దీటుగా సక్సెస్ చేసిన మహిళామణులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యే గల్లా మాధవికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే యరపతినేని

తల్లి, చెల్లి ఉసురుతోనే జగన్ ఓటమి!

(5వ పేజీ తరువాయి)

మీడియాను ఆధారం చేసుకొని మహిళలను అనేక రకాలుగా అవమానించారని ఆవేదన చెందారు. సొంత చెల్లెలు షర్మిలపై కూడా తప్పుడు ప్రచారాలు చేయించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును 53 రోజులు జైల్లో పెట్టించిన నాడే జగన్ పతనం మొదలైందని మంత్రి అనిత పేర్కొన్నారు. పల్నాడులో వీర నారీమణి నాగమ్మ కత్తితో పోరాటం చేస్తే.. గడిచిన ఎన్నికల్లో ఓటుతో మహిళలు పోరాటం చేశారన్నారు. పల్నాడులోని ప్రతి మహిళ నాగమ్మ అని కితాబిచ్చారు. కొన్ని వేల మందికి పసుపు కుంకుమ కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దొరకడం మహిళామణుల అదృష్టమని ప్రశంసించారు.

పిడుగురాళ్ల ఘటనతోనే రాజకీయ అరంగేట్రం: ఎమ్మెల్యే గళ్లా మాధవి

పల్నాడు రాజకీయాల్లో ఎమ్మెల్యే యరపతినేనికి సాటి మరెవరూ రారని, ఏ కార్యక్రమం తలపెట్టినా విజయవంతం చేస్తారని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. గతంలో పసుపు, కుంకుమ, సీమంతాల కార్యక్రమాలతో ఎన్నో కుటుంబాలకు అన్నగా, పెద్ద కొడుకుగా ఆయన అండగా నిలిచిన ఘటనలు ఎందరో నోట విన్నానని ఆమె గుర్తుచేసుకున్నారు. గత పాలనలో పిడుగురాళ్లలో ఎదురైన ఘటనలతోనే తాను రాజకీయ అరంగేట్రం చేయాల్సి వచ్చిందన్నారు.



ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రులు అనిత, గొట్టిపాటి, ఎమ్మెల్యే యరపతినేని, మాజీ ఎమ్మెల్సీలు నన్నపనేని, జంగా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి తదితరులు

ఆత్మగౌరవ యాత్రతోనే టీడీపీ ప్రభంజనం: కొమ్మాలపాటి

సమైక్య నినాదం ఉన్న 2014లో చంద్రబాబు నాయుడు పర్యటన ఎక్కడి నుంచి మొదలుపెట్టాలనే తర్జనభర్జన పడుతున్న సమయంలో గురజాల నుంచే మొదలుపెట్టాలని.. తానే ముందుంటానని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు భరోసా ఇచ్చారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గుర్తుచేశారు. దీంతో చంద్రబాబు ఆత్మగౌరవ యాత్ర ప్రారంభించారని తెలిపారు. 30 ఏళ్ల క్రితం సెప్టెంబరు 1న చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మహిళలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. తల్లికి వందనం, ఉచిత బస్సు, దీపం పథకం అమలుతో మహిళలందరూ చంద్రబాబు పక్షాన ఉంటారని కొమ్మాలపాటి పేర్కొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

రిజర్వేషన్ల ఘనత ఎన్టీఆర్‌దే: జంగా కృష్ణమూర్తి

రాష్ట్రంలో మహిళలకు రిజర్వేషన్, ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌ది అయితే.. దానిని కొనసాగిస్తున్న చంద్రబాబును రాష్ట్ర మహిళలు మర్చిపోలేరన్నారు. గురజాలలో యరపతినేని తలపెట్టిన ఏ కార్యక్రమం అయినా విజయవంతం కావడానికి ఆయన నిబద్ధత, వెన్నంటి ఉండే వేలాది మంది కార్యకర్తలే కారణమన్నారు.

కష్టకాలంలో పార్టీకి యరపతినేని అండ : నన్నపనేని

పల్నాటి గడ్డపై మరోసారి పల్నాటి పౌరుషాన్ని చూపేలా యరపతినేని స్త్రీశక్తి విజయోత్సవ సభ జరిపారని మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న ఒకానొక దశలో పల్నాడులో టీడీపీకి, కార్యకర్తలకు అండగా ఉన్న యరపతినేని అంటే చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. చంద్రబాబుపైనే కాకుండా టీడీపీ నేతలపై అనేక అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించిన జగన్‌ను రాష్ట్ర ప్రజలు చాచి లెంపకాయ కొట్టారన్నారు. ఎన్నడూ బయటకు రాని భువనేశ్వరి పిలుపుతో రాష్ట్రంలోని లక్షలాది మంది మహిళలు రోడ్డెక్కారని గుర్తుచేశారు. ఒక చేత్తో ఓటు వేస్తూ.. మరో చేత్తో జగన్‌కు బైబై చెప్పారన్నారు. పిడుగురాళ్లలో ఒకే వేదికపై మూడు తరాల నేతలతో సభలు పెట్టి సక్సెస్ అయిన ఘనత యరపతినేనికే దక్కిందన్నారు.

అప్పులు చేయకుండానే రాష్ట్రాభివృద్ధి : మంత్రి గొట్టిపాటి

సంపద సృష్టించి.. అప్పులు చేయకుండా.. రాష్ట్రాన్ని అభి వృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అర్హత లేని ఎందరికో.. గత పాలనలో దొంగ పింఛన్లు ఇచ్చారని ఆరోపించారు. అర్హులైన ఏ ఒక్కరి కూడా పింఛన్ పోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తుచేశారు. 70శాతానికిపైగా ఆర్టీసీ బస్సుల్లో లక్షలాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఏ కార్యక్రమం తలపెట్టినా ప్రభంజనం సృష్టిస్తారనేందుకు స్త్రీ శక్తి విజయోత్సవ సభే నిదర్శనమన్నారు.



వీవీఐటీలో 'అందెల రవమిది' బృందం సందడి

పెదకాకాని, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి): వీవీఐటీ వర్సిటీలో అందెల రవమిది చిత్ర బృందం సోమవారం సందడి చేసింది. సంప్రదాయ నృత్య కళలను బతికించుకోవాలని, ప్రపంచానికి చాటి చెప్పాలన్న ప్రయత్నంతో ప్రముఖ నృత్య కళాకారిణి అభినయశ్రీ ఇంద్రాణి దావులూరి ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం ఇది. ఈ చిత్రం త్వరలో అమెజాన్ ప్రైమ్ వీడియోస్‌లో విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమంలో భాగంగా వీవీఐటీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. నటి ఇంద్రాణి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఈ చిత్రం అన్ని వర్గాల వారిని అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంప్రదాయ కళలను ఆదరించి.. కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

వర్సిటీలో విద్యార్థినులతో కలిసి ప్రముఖ నృత్య కళాకారిణి అభినయశ్రీ ఇంద్రాణి నృత్యం

వంతెన తాకేలా.. కృష్ణమ్మ పరవళ్లు

దాచేపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ డ్యాం నుంచి విడుదలైన వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. మండలంలోని తంగెడ గ్రామ సమీపంలోని వంతెన అంచులను తాకేలా.. కృష్ణవేణి పరుగులు తీస్తోంది. పల్లె కారులు చేపల వేటను వాయిదా వేసుకున్నారు. రామాపురం, పొందుగల, కాట్రపాడు, భట్రుపాలెం గ్రామాల్లోని రేవుల వద్ద నదిలోకి వేటకు వెళ్ల వద్దని అధికారులు ఆదేశించారు.





లీప్ స్కూల్ ప్రధాన భవనసముదాయం (ఏ బ్లాకు)

ఏపీ విద్యా ప్రతిష్ట..'లీప్'!

(5వ పేజీ తరువాయి)

రాష్ట్రానికి సమున్నత గౌరవాన్ని ఆపాదిస్తుంది. ఈ లీప్ పాఠశాలలను రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి వంతున ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకు తొలి పైలెట్ ప్రాజెక్టుగా తన సొంత నియోజకవర్గం మంగళగిరిలో లీప్ పాఠశాలను ఏర్పాటు చేయిస్తున్నారు. అలాగే రాజధాని గ్రామాల్లో ఒకటైన నిడమర్రులో లీప్ పాఠశాలను ఈ విద్యా సంవత్సరం నుంచే ఆరంభిస్తున్నారు. సుమారు రూ.15 కోట్ల వ్యయంతో నిడమర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలను లీప్ స్కూల్‌గా అభివృద్ధి చేస్తున్నారు.

లీప్ స్కూల్స్...ఎందుకంటే!

రాష్ట్రంలో పాఠశాల విద్యను 2029-30 విద్యా సంవత్సరం నాటికి పూర్తిగా బలోపేతం చేయాలన్నదే లక్ష్యంగా లీప్ పాఠశాలల వ్యవస్థను మంత్రి లోకేశ్ తీసుకువస్తున్నారు. ఇది ఆట ఆధారిత అభ్యాసం, డిజిటల్ అక్షరాస్యత, 21వ శతాబ్దపు నైపుణ్యాలను కలుపుతూ ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రాన్ని విద్యార్థుల్లో పెంపొందించడానికి రూపొందించిన.. ఫలిత ఆధారిత వ్యూహమని చెప్పుకోవాలి. ఈ విధానంలో విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంచుకుని నిజ జీవిత నైపుణ్యాలను బలంగా మెరుగుపరుచుకుంటారు. అంటే కేవలం విద్యా పరంగానే కాకుండా భవిష్యత్తుకు సంసిద్ధులై ఉంటారు. ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయంగా తగ్గిపోతున్న హాజరు శాతాన్ని వేగంగా పెంచేందుకు లీప్ స్కూల్ వ్యవస్థ తోడ్పడుతుంది. డ్రాప్ అవుట్స్‌లో 95 శాతం మందిని తిరిగి పాఠశాలలకు చేర్చి... ప్రవేశాలను మెరుగుపరుచుకోవడం దీని ప్రధాన లక్ష్యంగా చెబుతున్నారు. లీప్ పాఠశాలల్లో పాఠ్యాంశాలన్నీ 2020 జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఉంటాయి. తద్వారా పరిశోధన, ఆవిష్కరణ అవకాశాలకు ఊతమిస్తుంది. సృజనాత్మక ఆలోచన, వ్యవస్థాపకతను విద్యార్థుల్లో ప్రోత్సహిస్తుంది. ఆరు, తొమ్మిదవ తరగతి విద్యార్థుల కోసం బ్రిడ్జి కోర్సులను కూడా అందిస్తారు.



నిడమర్రులోని లీప్ స్కూల్ ప్రధాన ద్వారం



ఓపెన్ యాంఫీ థియేటర్

రాష్ట్రంలో తొలి మోడల్ స్కూల్..

రాష్ట్రంలో తొలి లీప్ మోడల్ స్కూల్‌గా నిడమర్రు జడ్పీ ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దనున్నారు. ఇది నిడమర్రు - కురగల్లు గ్రామాల మధ్య సుమారు ఐదెకరాల విస్తీర్ణంలో ఉంది. నాలుగేళ్ల క్రితం ఇంటర్మీడియెట్ విద్యను ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు ఇక్కడ బోధన జరుగుతుంది. పదవ తరగతి విద్యార్థులు 70 మంది, జూనియర్ ఇంటర్‌లో 22 మంది (ఎంపీసీ), సీనియర్ ఇంటర్‌లో ఎనిమిదిమంది (ఎంపీసీ, బైపీసీ) విద్యార్థులున్నారు. ఇక ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి వరకు 420 మంది విద్యనభ్యసిస్తున్నారు. దీంతో ఈ విద్యాలయాన్ని మోడల్ ప్రాజెక్టుగా మంత్రి నారా లోకేశ్ ఎంచుకున్నారు.

రూ.15 కోట్లతో..అత్యాధునిక సౌకర్యాలు

రూ.15 కోట్లకు పైగా వ్యయంతో నిడమర్రు జడ్పీ హైస్కూల్‌ను లీప్ స్కూల్‌గా అభివృద్ధి చేస్తున్నారు. దీనికి సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచే పనులు ప్రారంభించి.. శరవేగంగా పూర్తి చేస్తున్నారు. గత వేసవి సెలవుల్లో రోజుకు రెండొందల మంది కార్మికుల వంతున నిత్యం పని చేశారు. ఇందులో ఏ బ్లాకు పేరిట ప్రధాన భవన నిర్మాణాన్ని జీ ప్లస్ వన్ భవన సముదాయంగా యు ఆకృతిలో నిర్మించారు. ఇందులో మొత్తం 29 తరగతి గదులు ఉన్నాయి. మొత్తం ప్రాంగణంలో తూర్పు వైపున బీ బ్లాకు పేరుతో మరో 12 తరగతి గదుల భవనాన్ని నిర్మించారు. దీని పక్కనే సీ బ్లాకు పేరుతో మరో చిన్న భవనాన్ని నిర్మించి దానిని డైనింగ్ హాలుకు కేటాయించారు. ఇండోర్ గేమ్స్ ఆడుకునేందుకు ఓపెన్ థియేటర్‌ను అధునాతనంగా ఏర్పాటు చేశారు. దీని పక్కనే స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేశారు. 33 సెంట్ల విస్తీర్ణంలో ఓ సైన్స్ పార్కును కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇంకో అరెకరం విస్తీర్ణంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం కిడ్స్ ప్లే గ్రౌండ్‌ను ఏర్పాటు చేసి, టాయ్‌లెట్లను నిర్మిస్తున్నారు. ఇక పాఠశాల ప్రధాన ద్వారానికి దక్షిణంగా 600 సీటింగ్ సామర్థ్యం గల ఓపెన్ యాంఫీ థియేటర్‌ను సరికొత్తగా నిర్మిస్తున్నారు. పాఠశాల మధ్యలో 200 మీటర్ల వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తూ.. దాని నుంచి వర్షపు నీటిని బయటకు పంపేందుకు ప్రత్యేక డ్రైయినేజీ వ్యవస్థను నిర్మిస్తున్నారు. వీటి సమీపంలోనే ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్ కోర్టులను తీర్చిదిద్దుతున్నారు. ఈ పనులన్నీ ఈ నెలాఖరులోగా పూర్తవ్వొచ్చని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.





అమరావతి : నిమజ్జనానికి బారులు దీరిన గణనాథులు



వెళ్లిరావయ్య..గణపయ్య..!

వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. గణేశ్ ప్రతిమల నిమజ్జనాలతో.. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా సందడి నెలకొంది. భక్తులు రంగులు చల్లుకుంటూ.. నృత్యాలు చేస్తూ లంబోదరుడి ఊరేగింపులో ముందుకు సాగారు. భక్తిపారవశ్యంతో జై బోలో గణేశ్ మహరాజ్‌కి.. జై అంటూ నినాదాలు చేశారు. మళ్లీ రావయ్యా గణపయ్య అంటూ నిర్దేశించిన కాల్వల వద్ద విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేశారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్





అమరావతి : వివిధ అలంకరణలో ఉన్న భారీ గణనాథులు





అమరావతి : నిమజ్జనం చేస్తున్న భక్తులు

పల్నాడు వార్తలు

♦ నరసరావుపేట ♦ వినుకొండ ♦ చిలకలూరిపేట

నేడు అసిస్ట్ సంస్థలో జాబ్ మేళా

చిలకలూరిపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక సేవా సంస్థ అసిస్ట్ సంస్థ ఆవరణలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సంస్థ అసోసియేట్ డైరెక్టర్ జే.కృష్ణ హరీష్ సోమవారం తెలిపారు. ఈ జాబ్ మేళాలో స్కిల్ సోనిక్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఫ్లిప్ కార్ట్, హెటిరో డ్రగ్స్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగావకాశాలు కల్పిస్తారని వివరించారు. వయసు 18-35 సంవత్సరాలు ఉండి, ఆసక్తి ఉన్న వారు తమ విద్యార్హత, ఆధార్ జిరాక్స్ కాపీలు తీసుకుని జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు.

రావిపాడులో అగ్నిప్రమాదం

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 1, (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావిపాడు గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీకై అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు మేరకు ఆస్తి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపారు. గ్రామానికి చెందిన టి. పద్మ వంట చేస్తుండగా గ్యాస్ లీకై పూరిల్లు దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు.

డీఆర్ఎన్ఎస్ సీవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉదయ్ ప్రకాష్

చిలకలూరిపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక డీఆర్ఎన్ ఎస్‌సీవీఎస్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.ఉదయ ప్రకాష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ బైరా సుజాత ఉద్యోగ విరమణ చేయడంతో కొత్త ప్రిన్సిపాల్ నియామకం చేశారు. చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, సెక్రటరీ మైలవరపు శివానంద్ కుమార్, జాయింట్ సెక్రటరీ బేతంచర్ల రామకోటేశ్వరరావు, ట్రెజరర్ బచ్చు రామలింగేశ్వరరావు పాల్గొని నూతన ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

మదమంచికి పలువురి నివాళి

చిలకలూరిపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పండరీపురంలో గుండెపోటుతో మృతి చెందిన స్థానిక ఎస్‌కేఎస్‌సీవీఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మదమంచి వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని ఎమ్మెల్యే పుల్లారావు, కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తేళ్ల సుబ్బారావు, శివానంద కుమార్, చిలకలూరిపేట విద్యాసంఘం అనుబంధ విద్యాసంస్థల సిబ్బంది సోమవారం సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి. సంతాప సూచకంగా కళాశాలకు సెలవు ప్రకటించారు.

సరోగసీ సెంటర్లకు నోటీసులు

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 1, (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్యాధికారుల సూచనలను సలహాలను పాటించని పల్నాడు జిల్లాలోని 3 ఏఆర్‌టీ, సరోగసీ సెంటర్లకు నోటీసులు జారీ చేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ రవి సోమవారం తెలిపారు. ఆయా కేంద్రాల నుంచి నెలవారీ నివేదికలను తెప్పించుకొని విశ్లేషించి సూచనలు ఇస్తున్నామన్నారు. వాటిని పాటించని ఏఆర్టీ సరోగసీ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేత్రదాన ప్రాముఖ్యంపై అవగాహన ర్యాలీ

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా సోమవారం నేత్రదాన ప్రాముఖ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నేత్రదాన ప్రాముఖ్యంపై ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ అవగాహన కల్పించారు. జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ భువనేశ్వరి మరణించిన వ్యక్తి నేత్రాలను సురక్షితంగా వేరే వ్యక్తులకు అమర్చే విధానాన్ని వివరించారు. ర్యాలీ లో మురళీకృష్ణ, డాక్టర్ ఏడుకొండలు, లక్ష్మి కుమారి, రామకృష్ణ, మహేష్ సులేమాన్, పీఎన్‌సీ కళాశాల, కృష్ణవేణి కళాశాల నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల, విజ్ఞాన్ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఒప్పందం

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విజ్ఞాన్ టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ మధ్య అవగాహన ఒప్పందం సోమవారం జరిగింది. విద్యార్థులలో స్టార్టప్ ఆవిష్కరణలు, నైపుణ్యాలు, పరిశోధన-వికాస అవకాశాలు విస్తరించనున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ జీ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ ఎంవోయూలో విజ్ఞాన్ (టీబీఐ) సీఈవో ఎస్.సందీప్, ఇంక్యుబేషన్ మేనేజర్ అబ్దుల్ రియాజ్ పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌సీ కమాండర్‌గా ఎన్‌ఈసీ అధికారి

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, 23వ ఆంధ్రప్రదేశ్ బెటాలియన్ ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్‌బాబు జాతీయ స్థాయిలో మరో మైలురాయి సాధించినట్లు కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు. ఈ నెల సెప్టెంబరు 1 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో జరగబోయే ప్రతిష్ఠాత్మక ఆల్ ఇండియా తల్ సైనిక్ క్యాంపులో (ఏఐటీఎస్‌సీ), ఆయనను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ తరఫున కాంటిజెంట్ కమాండర్‌గా ఎంపికయ్యారని తెలిపారు.

ఆటో డ్రైవర్ నిజాయితీ

చిలకలూరిపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ దానయ్యకు చెందిన ఆటోలో ఒక మహిళ పర్సు మర్చిపోయి వెళ్ళింది. ఆటోలో దొరికిన పర్సును దానయ్య నిజాయితీగా పోలీసు స్టేషన్‌లో అప్పగించాడు. పర్సులో రూ.6,500 నగదు, ఏటీఎం కార్డులు ఉన్నాయి. యూనియన్ అధ్యక్షుడు రాజు, యూనియన్ సభ్యుల సమక్షంలో అర్బన్ సీఐ రమేష్, ఎస్ఐ హాజరత్తయ్య పర్సు మర్చిపోయిన మహిళకు పర్సును అప్పగించారు. ఆటో డ్రైవర్ నిజాయితీకి మెచ్చి చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ అతడికి రూ.వెయ్యి నగదు బహుమతి ఇచ్చారు.



సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి



పింఛన్లు పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

పింఛన్లపై వైసీపీ విష ప్రచారం

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల పింఛన్లపై వైసీపీ విష ప్రచారం చేస్తోంద ని, దానిని ఎవరూ నమ్మవద్దని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం పలుచోట్ల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని సుగాలికాలనీ, సంజీవనగర్, నాదెండ్ల మండలంలోని గణపవరం, రాజీవ్ గాంధీ కాలనీ, యడ్లపాడు మండలంలోని బోయపాలెంలో జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాలలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందించారు. ఆయన మాట్లాడుతూ జగన్ అప్పగించిపోయిన ఆర్థిక కష్టాలు, నష్టాలను అధిగమిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు తొలిసారి ప్రమాణస్వీకారం చేసి 30 ఏళ్లు అయ్యిందని, ఇన్నేళ్ల ఆయన రాజకీయ ప్రయాణం ఆసాంతం ప్రజాహితాన్ని, రాష్ట్ర ప్రగతినే కాంక్షించిందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, బీజేపీ నాయకులు నెల్లూరి రంజిత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాలు, పట్టణంలోని వార్డులలో జరిగీన పింఛన్ల పంపిణీలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దొండపాడు (నరసరావుపేట రూరల్), సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వికలాంగులందరికీ, అర్హులైన పేదలందరికీ ప్రతినెలా 1వ తేదీన వారి ఇంటివద్దనే ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు తెలిపారు. నరసరావుపేట మండలం దొండపాడు, లింగంగుంట్ల, జొన్నలగడ్డ గ్రామాల్లో సోమవారం ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంను జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టీవీ కృష్ణకుమారి పరిశీలించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బండారుపల్లి విశ్వేశ్వరరావు, ఈవోపీఆర్డీ పి.నాగఆనంద్, ఏఈవో బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు 50 ఏళ్ల ప్రజాజీవితం ఆదర్శనీయం : జీవీ

వినుకొండ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు 50 ఏళ్ల సుదీర్ఘ ప్రజాజీవితం ఆదర్శనీయం, నీతి నిజాయతీలకు నిలువుటద్దం అని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఒకటో వార్డు సిద్ధార్థనగర్‌లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ము అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ త్వరలోనే సుమారు 10లక్షల మందికి సామాజిక పింఛన్లు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చంద్రబాబు 1995 సెప్టెంబరు 1న మొదటిసారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని అప్పట్నుంచీ ప్రజా జీవితంలో అరుదైన ఆదర్శ సీఎంగా దేశంలోనే నిలిచారన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో వైసీపీ చేస్తున్న విష ప్రచారాల్ని నమ్మాల్సిన పని లేదన్నారు. దివ్యాంగుల పింఛన్లలో అనర్హులుగా తేలిన వారిపై కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో పాల్గొన్న రాష్ట్ర వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్



పెన్షన్ పంపిణీ చేస్తున్న కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో సోమవారం రాష్ట్ర వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వరరావు పర్యటించారు. పట్టణంలో 25, 1, 19 వార్డులలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం 25వ వార్డులో వడ్డెర కమ్యూనిటీ భవనంలో నరసరావుపేట వడ్డెర సంఘం నాయకుల ఆధ్వర్యంలో మల్లే ఈశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తిరుమలకొండ నరసింహరావు, కుంచాల బాజీ, కుంచాల శ్రీనివాసరావు,చ కుంచాల కోటేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావు, వేముల శంకర్ నారాయణ, బత్తుల శివయ్య, దేవలా వీరస్వామి, పలువురు వడ్డెర సంఘ నాయకులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

● నూజెండ్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం నూజెండ్ల, రవ్వవరం, కమ్మవారిపాలెం తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు సోమవారం ఎన్‌టీఆర్ భరోసా పింఛన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురికృష్ణ యాదవ్, గుర్రపునాయుడుపాలెం, నూజెండ్ల సొసైటీ చైర్‌పర్సన్‌లు ముండ్రు సుబ్బారావు, బచ్చు అంజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగినేని బాబు, టీడీపీ నాయకులు లగడపాటి సూరిబాబు, కంచుమాటి నరేష్, బేతపూడి చిరంజీవి, మరిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండంలోని సరికొండపాలెం తండాలో రాష్ట్ర టీడీపీ రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు పింఛన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పింఛన్ డబ్బులు రూ.50వేలు మాయం

● దొంగను పట్టించిన సీసీ కెమేరా

ఈపూరు, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పింఛన్ నగదు రూ50వేలు మాయమైన గంటలోనే సీసీ కెమేరా పట్టించిన సంఘటన మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో జరిగింది. గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ సోమవారం జరిగింది. ముందుగా గ్రామ టీడీపీ నాయకులు పింఛన్ల నగదు పంపిణీ చేశారు. సచివాలయం ఏఎన్ఎం 62 పింఛన్లకుగాను రూ.2.72 లక్షలు పంపిణీ చేయాలి. అంగలూరు సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి బాలయ్య కొన్ని పింఛన్లు పంపిణీ చేశారు. కొన్ని పింఛన్ల పంపిణీ అనంతరం టిఫిన్ చేసేందుకు గ్రామంలోని హోటల్‌కు వెళ్ళారు. ఏఎన్ఎం తనకు సహాయంగా ఆశా వర్కర్‌ను వెంట తీసుకువెళ్ళింది. టిఫిన్ చేసి చేతులు కడుక్కునేందుకు ఏఎన్ఎం వెళ్ళగా ఆశా వర్కర్ బ్యాగ్‌లోని రూ.50వేలు పింఛన్ డబ్బులు తీసుకొని దాచిపెట్టుకుంది. ఏఎన్ఎం పింఛను ఇచ్చేందుకు బ్యాగ్ తీసి చూడగా రూ.50వేలు కన్పించలేదు. ఒక్కసారిగా అవాక్కయిన ఏఎన్ఎం టీడీపీ నాయకులకు చెప్పింది. టిఫిన్ చేసిన హోటల్‌లో సీసీ కెమెరా పుటేజ్‌ని పరిశీలించగా బ్యాగులో డబ్బులు ఆశా వర్కరు తీసుకోవటం కన్పించింది. తను తీసిన రూ50వేలు ఆశా వర్కర్ తీసుకొచ్చి ఇచ్చింది. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

జాతీయ రోప్ స్కిప్పింగ్ పోటీలకు సంసిద్ విద్యార్థులు

కనమర్లపూడి (శావల్యాపురం) సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): శావల్యాపురం మండలం కనమర్లపూడి సమీపంలోని సంసిద్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్‌బాబు సోమవారం తెలిపారు. విద్యార్థులంతా అక్టోబర్ నెలలో ముంబాయిలో జరగనున్న జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొంటారన్నారు. శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజును ప్రిన్సిపల్ సాగర్‌బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాల్‌బ్యాడ్మింటన్‌లో బాలికల ప్రతిభ

శావల్యాపురం, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా చేవూరులో ఆగస్టు 28 నుంచి 31వ తేదీవరకు జరిగిన 11వ అంతర్ జిల్లాల మహిళల బాల్‌బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో శావల్యాపురం హైస్కూల్ ప్లస్ బాలికలు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరఫున పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరచి జట్టు రన్నరప్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించినట్లు పాఠశాల హెచ్‌ఎం బొడ్డపాటి విజయలక్ష్మి సోమవారం తెలిపారు. బాలికలను స్టాఫ్‌సెక్రటరీ బీవీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రవి, శ్రీనివాసరావు, సురేష్, కవిత, విజయలక్ష్మి అభినందించారు.

ప్రజల హృదయాలలో చంద్రబాబుకు సుస్థిరస్థానం

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



కేక్ కట్ చేస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : వినూత్నమైన ఆలోచనలతో, విజనరీ నాయకుడిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి సంక్షేమాభివృద్ధి చేసి చూపిన నేతగా చంద్రబాబునాయుడు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం చంద్రబాబునాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో గ్రంథాయల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్రా ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావుతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, సీనియర్ నేతలు షేక్ రఫీ, షేక్ మన్నాన్ షరీఫ్, గొట్టిపాటి జనార్ధన బాబు, తిరుమలకొండ నరసింహరావు, జగ్గంపూడి వీరయ్య చౌదరి, పొనుగోటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు రాజకీయ ప్రస్థానం అసాధారణం : అరవిందబాబు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : టీడీపీలో సీఎం చంద్రబాబునాయుడు ప్రస్థానం అసాధారణమైనదని, ప్రేరణాత్మకమైదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ మొదటిసారిగా ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన 1995 సెప్టెంబరు 1 నుంచి 30 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. 45 సంవత్సరాలు వయస్సులో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారన్నారు. 30 సంవత్సరాలలో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 15 సంవత్సరాలు విపక్షనాయకుడిగా పనిచేశారన్నారు. ఆరు ఎన్నికలు ఎదుర్కొని, సంక్షోభాలు అనుభవించి ఫీనిక్స్ పక్షిలా మళ్ళీ ఎదిగారన్నారు. సమావేశంలో కొల్లి బ్రహ్మయ్య, కొల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

కోలాహలంగా వినాయకుని విగ్రహాల నిమజ్జనం

చిలకలూరిపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సోమవారం పలుచోట్ల జరిగిన వినాయకుని నిమజ్జన కార్యక్రమాలలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. పండరీపురం తెలుగు యువత, సుబ్బయ్యతోట బ్యాడ్ బాయ్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాసవీనగర్‌లోని నిఖిల స్కూల్ వద్ద వార్డు యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి, నిర్వాహకులు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కాగా పట్టణంలో సోమవారం 48 వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగింది.

వినాయక మండపాలను సందర్శించిన చీఫ్ విప్ జీవీ

వినుకొండ టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీతయ్యనగర్‌లో వినాయక మండపాన్ని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సోమవారం సందర్శించారు. పట్టణంలో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కూటమి నాయకులు, పాల్గొన్నారు.

రూ.1.15లక్షలు పలికిన గణేష్ లడ్డూ

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి పందిరిలో గణేష్ లడ్డూ వేలం సోమవారం నిర్వహించారు. మంచాల నాగరాజు, మంచాల పార్ధసారథి, నాగెండ్ల ప్రవీణ్‌కుమార్‌లు రూ.1,15, 000లకు లడ్డూ కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో కేపీ రంగరావు, ప్రవళిక సత్యం, దేసు శ్రీనివాసరావు, కొత్తమాసు వెంకయ్య, తిరువీధుల సుధాకర్, గార్లపాటి శ్రీనివాసరావు, చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో రూ.2లక్షలు పలికిన లడ్డూ

రొంపిచర్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల దేవుడు మాన్యం కాలనీలో వినాయకుని వద్ద ఉంచిన లడ్డూలకు సోమవారం వేలం జరిగింది. 15 కిలోల లడ్డూను తన్నీరు వీరయ్య రూ.2లక్షలకు, తొమ్మిది కిలోల లడ్డూను వల్లెపు రమణయ్య రూ.60వేలకు వేలంలో దక్కించుకున్నారు. 17వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాథుని విగ్రహం నిమజ్జనానికి తరలి వెళ్ళింది. నిమజ్జనోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. బోసు బొమ్మ సెంటర్, బొడ్డు రాయి బజారు, అన్నవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్ళాయి.

● నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాలు గత ఆరు రోజులుగా పూజలందుకుంటున్న ఘననాథులు సోమవారం నిమజ్జనానికి తరలిస్తున్నారు. సోమవారం నరసరావుపేట మండలం యలమందల, ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం, కాకాని, ఇసప్పాలెం, లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం, గోనెపూడి గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. నరసరావుపేట రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ కిషోర్‌లు తమ సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

● నాదెండ్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాదెండ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 12 కిలోల లడ్డును గొంది లోకేశ్ రూ.49వేలకు వేలంలో దక్కించుకున్నాడు. అదే విధంగా మూడు కిలోల లడ్డును వలపర్ల శివ అనే వ్యక్తి రూ.21వేలకు దక్కించుకున్నారు. సాతులూరు వడ్డెరపాలెం కోదండ రామాలయం దేవాలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద గ్రామానికి చెందిన పత్తిపాటి భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల భరత నాట్యం, కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది

● బొల్లాపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లటూరు, బొల్లాపల్లి, రేమిడిచర్ల, జయంతిరామ్పురం తదితర గ్రామాల్లో సోమవారం ఆరో రోజు గణేష్ నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనాల సందర్భంగా భారీ డీజేలు, కోలాట ప్రదర్శనలు, దేవుని లడ్డు వేలం, అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. అనంతరం గ్రామాల్లో ఊరేగింపుగా నిమజ్జనానికి వినాయక విగ్రహాలను తరలించారు.

పట్టణ తాగునీటి పథకాలకు.. పచ్చజెండా

● సవరించిన అంచనాలకు ఆమోదం



పురపాలక సంఘం	నిధులు(కోట్లలో)
వినుకొండ	219
పిడుగురాళ్ల	170
మాచర్ల	100

వైసీపీ పాలనలో నిలిచిన ఎస్ఎస్‌పీ కాలనీలోని వాటర్ ట్యాంక్ నిర్మాణం

వినుకొండ, సెప్టెంబరు 1 (ఆంధ్ర జ్యోతి): పట్టణ తాగునీటి పథకాల నిర్మాణాలకు కేంద్రం అనుమతించింది. సవరించిన అంచనాలను ఆమోదించడంతో.. వైసీపీ పాలనలో ఆగిపోయిన పనులు తిరి గి త్వరలో ప్రారంభం కానున్నాయి. జిల్లాలో వినుకొండ, మా చర్ల, పిడుగురాళ్ల పురపాలక సంఘాల్లో రూ.489 కోట్లతో పనులు చేపట్టనున్నారు. ఈ మేర కు టెండర్లు పిలిచే ప్రక్రి య నడుస్తోంది. ఆయా పనులు కార్య రూపం దాల్చితే పట్టణ ప్రజలు తాగునీటి కష్టాల నుంచి గట్టెక్కినట్టేనని చెబుతున్నా రు. రానున్న రెండేళ్లల్లో పథకాన్ని పూర్తి చేసి ఇంటింటికి ఉచితంగా కొళాయిని ఏర్పాటు చేస్తామని ప్రజలకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వంలో మందగించిన పనులు..

టీడీపీ ప్రభుత్వంలో (2014-19) నాన్ అమృత్ పట్టణాలకు.. తాగునీటి పథకాల నిర్మాణం కోసం ఏఐఐబీ నిధులు మంజూరయ్యాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలనలో నిధులు విడుదల చేయక పనులు మందగించాయి. ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, అంతర్గత పైపులైన్ల పనులు కొంత మేర చేసి వదిలేశారు. కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టిపెట్టింది. గడువు తీరడంతో ఏఐఐబీ స్థానంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి ద్వారా పనులు చేపట్టాలని నిర్ణయించింది. పెరిగిన ధరలకు అనుగుణంగా రూపొందించిన అంచనాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపాయి.

పీజీఆర్ఎస్‌కు 65 ఫిర్యాదులు



వృద్ధురాలి నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ సోమవారం కూడా కొనసాగింది. ఎస్పీ కంచి శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని వివిధ అంశాలకు సంబంధించి ప్రజల వద్ద నుంచి 65 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. నూజెండ్ల మండలం ఉప్పలపాడుకు చెందిన వేల్పుల గంగకు కట్నం కోసం అత్త మామ బావలు ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. నరసరావుపేట చెందిన తాడ్వాయి వెంకటేశ్వరరావు అతని సోదరుడు అశోక్ బాబుల వద్ద నుంచి పెరుమాల సాయి జశ్వంత్ మరో వ్యక్తితో కలిసి వ్యాపారం చేద్దామని తమ వద్ద నగదు తీసుకుని మోసం చేశారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఒక ఫిర్యాదు అందినట్టు తహసీల్దార్ బండి నిర్మల తెలిపారు. కొత్తపల్లి గ్రామం నుంచి సర్వే కోసం దరఖాస్తు అందినట్టు పేర్కొన్నారు.

వాచ్‌మన్ మోసం చేశాడని పాస్టర్ ఫిర్యాదు

నాదెండ్ల, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న ఇంటికి ఒక వ్యక్తిని కాపలా పెట్టుకోగా ఆ వ్యక్తే తనను ముంచాడని రాయపూడి నవకుమార్ అనే పాస్టర్ ఎస్పీకి సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు. సాతులూరు ఎస్సీ కాలనీకి చెందిన రాయపూడి నవకుమార్ అనే పాస్టర్ పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో చర్చి పాస్టర్‌గా పని చేస్తున్నాడు. వారంలో మూడు రోజులు అక్కడ, మిగిలిన మూడు రోజులు సాతులూరులో ఉంటున్నాడు. సాతులూరులో శాశ్వత నిర్మాణం కోసం ఇంటిని ప్రారంభించి ఇనుము, ఇటుకలు, ఇసుక, కంకర సిద్ధం చేసుకున్నాడు. గ్రామానికి చెందిన జే శ్రీను అనే వ్యక్తిని వాచ్‌మన్‌గా పెట్టుకోగా కొన్ని నెలలుగా అతను నమ్మకంగా ఉంటూ మెటీరియల్‌ను దొంగిలించి శ్రీను సొంత ఇల్లు నిర్మించుకున్నాడని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సుమారు రూ.4.21 లక్షల ఖరీదు గల మెటీరియల్‌ను చోరీ చేశాడని నవ కుమార్ ఫిర్యాదు చేశారు.

పల్నాడు జిల్లాకు జాషువా పేరు పెట్టాలి

వినుకొండ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మహాకవి, నవయుగ కవి చక్రవర్తి, సామాజికవేత్త, కవి కోకిల, పద్మశ్రీ గుర్రం జాషువా పేరు పల్నాడు జిల్లాకు పెట్టడం సముచితమని జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మందా వెంకట్రావు సోమవారం కలెక్టర్‌కి గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవ సంస్థ కార్యదర్శులు ఎం.అబ్రహం, ఎస్.దేవసహాయం, పి.మధు, ఎం.నాగేశ్వరరావు, దాసు పాల్గొన్నారు.

ఎంజే మాణిక్యరావు సేవలు చిరస్మరణీయం


● మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు



సభలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

చిలకలూరిపేట, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆక్టా నాయకులుగా, టీచర్ ఎమ్మెల్సీగా మాణిక్యరావు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంజే మాణిక్యరావు మెమోరియల్ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. సోమవారం చిలకలూరిపేటలో జరిగిన శతజయంతి సభలో లక్షణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంజే మాణిక్యరావు రాష్ట్రంలోని వేలాదిమంది ఎయిడెడ్ విద్యాసంస్థల సిబ్బంది జీవితాలలో వెలుగులు నింపారన్నారు. రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ (ఆర్సీటీఏ) స్థానిక శాఖ అధ్యక్షుడు జీ వీరరాఘవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్సీటీఏ, ఆక్టా సీనియర్ నాయకులు ఎస్వీ కృష్ణారావు, జీ ఆర్ కే రెడ్డి, నూతలపాటి తిరుపతయ్య, సీహెచ్ బిక్షమయ్య, మాణిక్యరావు కుమారుడు ఎం విజయకుమార్ పాల్గొన్నారు. ఆక్టా సీనియర్ నాయకులకు ఘన సన్మానం జరిగింది. మాణిక్యరావు పాల్గొన్న కార్యక్రమాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. 35 పాఠశాలలలో విద్యా సంబంధిత విషయాలపై వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి రూ.25 వేలు విలువగల బహుమతులు అందచేశారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో భారతీయ జనతాపార్టీ, మహిళా మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పల్నాడు బీజేపీ కార్యాలయం నుంచి మల్లమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి రాహుల్‌గాంధీ బొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్ మాట్లాడుతూ నరేంద్రమోడీ మాతృమూర్తిపై రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చాజిల్లా అధ్యక్షురాలు జీ గాయత్రి, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు పుట్టి లక్ష్మిసామ్రాజ్యం, రాష్ట్ర కార్యదర్శి మేకల హనుమంతరావు, పల్నాడు జిల్లా బీజేపీ ఇన్‌చార్జి కొక్కెర శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరాంకుశం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శెట్టి హనుమంతురావు, కె.సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.